నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 27, జూన్ 2025 16 పేజీలు



2వ పేజీలో..

## భవిత కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దాలి

సౌకర్యాలు అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అందజేసినందుకు సిద్ధం

రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి








2 లో..

# ఆగని.. మట్టి దందా

## రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ టిప్పర్లు

**అనుమతుల పేరుతో లూటీ...**

**అధికారుల కనుసన్నల్లోనే నల్లబంగారం తరలింపు!**

**జోరుగా నల్ల మట్టి తవ్వకాలు**

**నామమాత్రం జరిమానులకే పరిమితం అవుతున్న అధికారులు**

**శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్న మట్టి తరలింపులు**

**బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్న పల్లె ప్రజానీకం**

భువనగిరి, రాజాపేట, అడ్డగూడూరు జూన్ 26 :

ప్రభాతవార్త యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రకృతి సంపదఅయిన నల్ల మట్టి ఇప్పుడుపచ్చని వ్యవసాయ భూములపై భయంకమాఫియా నీడగా మారింది. ప్రభుత్వం ద్వారాకొంతమందికి అనుమతులు మంజూరు అయినా,అనేక మంది పెద్దలు, నాయకులు, సంబంధిత శాఖల వ్యవస్థలను వాడుకొని లక్షలరూపాయల విలువ చేసే నల్లమట్టిని దొడ్డిదారిన తరలిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాలో నల్లమట్టి మాఫియారెచ్చి పోయిన తీరుతో



2 లో..

# జాతీయ రహదారిపై... ఘోర రోడ్డు ప్రమాదం

## ఎస్సై, కానిస్టేబుల్ మృతి

**కోదాడ, జూన్ 26, ప్రభాతవార్త:**

ఒక కేసు నిమిత్తం పోలీసులు ప్రైవేట్ కారును తీసుకొని హైదరాబాద్ వెళుతు ముందు వెళ్తున్న లారీని వెనకవైపు నుండి ఢీ కొట్టిన ఘటనలో ఓ ఎస్ఐ కానిస్టేబుల్ మృతి చెందగా మరొక కానిస్టేబుల్ కు, కారు డ్రైవర్ కు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని దుర్గాపురం జాతీయ రహదారి వద్ద బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. స్థానికులు, కోదాడ పట్టణ సీఐ శివశంకర్ తెలిపిన వివరాల




2 లో..

# హడావుడి.. ఆరంభం

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి గ్రామాల్లో ప్రారంభమైంది. సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశించిన నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ పక్షాలు ఎన్నికల కార్యాచరణకు సమాయత్తమవుతున్నారు. నెల రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. వార్డుల, సర్పంచ్ రిజర్వేషన్లు నెల రోజుల్లో ఖరారు చేసి సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేసే దిశగా ప్రభుత్వము, ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. గ్రామ పంచాయతీల పదవీ కాలము 2024 జనవరి 31 న ముగిసింది. ఎంపీటీసీల పదవీకాలం 2024 జులై 3న, జెడ్పి టిసిల పదవీ కాలము జూలై 4న ముగిసిన సంగతి తెలిసిందే.

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)/భువనగిరి

**అంతా రిజర్వేషన్ల ప్రకటనపైనే ఉత్కంఠ**

**కోర్టు ఆదేశాలతో స్థానిక సమరానికి సమాయత్తం**

**నెల రోజుల్లో వార్డులు, సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు**

**ఎన్నికలకు సిద్ధమవుతున్న రాజకీయపక్షాలు**

**సెప్టెంబర్ 30 లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేసేందుకు చర్యలు**

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు, మం డల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు ఉన్నాయి. ఎన్నికల నిర్వహణలో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు గ్రామాలకు మంజూరు కావడం లేదు. దీంతో అభివృద్ధి కుంటుపడుతుంది. మండల పరిషత్తు, జిల్లా పరిషత్ లలో కూడా అభివృద్ధి ముందుకు సాగడం లేదు. ఈ క్రమంలో పలువురు మాజీ సర్పంచులు ఎన్నికల నిర్వహించాలని కోర్టును ఆశ్రయించారు. దీంతో ఈనెల 25న రాష్ట్ర హైకోర్టు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తూ గడువు విధించింది. కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్ణయించిన సమయంలో ప్రభుత్వానికి నిర్వహించక తప్పదు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ పక్షాలు ఎన్నికల హడావుడిని ప్రారం భించాయి. ఇక గ్రామాల్లో తమదైన శైలిలో ఎన్నికల ప్రచారాలు ప్రారంభించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1781 గ్రామపం చాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486, నల్లగొండ జిల్లాలో 868, యాదాద్రి

# హడావుడి ఆరంభం

**(మొదటి పేజీ తరువాయి..)**

భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన గ్రామపంచా యతీలలో కూడా ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గాలు కొలువు తీరనున్నాయి. అదేవి ధంగా సూర్యాపేట జిల్లాలో 235 ఎంపీటీసీలు 23 జెడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 350 ఎంపీటీసీ స్థానాలు 31 జడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 177 ఎంపీటీసీ స్థానాలు 17 జడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. మూడు జిల్లా పరిషత్తులు ఉన్నాయి. వీటన్నిటికీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఒకవైపు ప్రభుత్వము మరోవైపు ఎన్నికల సంఘం కార్యాచరణ రూపొందిస్తుంది. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీలు కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుంది. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి గెలుపొందేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. ఆరు గ్యారెంటీ లతోపాటు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం పథకం తదితర పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుంది. అదేవిధంగా రైతులకు బోనస్ ఇవ్వడం, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎన్నికల్లో ప్రచారం చేసి మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుకు కాంగ్రెస్ కృషి చేయనుంది. ఇప్పటికి అన్ని గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేసింది. భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ వైఫల్యాలను ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి గెలుపొందే దిశగా కార్యాచరణను రూపొందించుకుంది. బిఆర్ఎస్ కూడా గ్రామ, మండలం, జిల్లాస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహి స్తున్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు చర్యలు చేపట్టారు. అన్నిచోట్ల పోటీ చేసేందుకు భారత రాష్ట్ర సమితి రంగం సిద్ధం చేసుకుం టుంది. బిజెపి కూడా అన్ని స్థానాల్లో ఒంటరి పోరు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ నెలాఖరు నాటికి అన్ని గ్రామ, మండలం, జిల్లా కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో బిజెపి ఉంచుకోవడంతో గ్రామస్థాయిలో కూడా పార్టీని బలోపేతం చేస్తున్నారు. వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులకు అందజేశారు. సదరు పథకాలను గ్రామాల్లో ప్రచారం చేయడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి ఎన్నికల్లో సత్తా చాటేందుకు బిజెపి వ్యూహాత్మకంగా ముందుకెళ్తుంది.

# నిరంతర శ్రమతోనే విజయాలు సాధ్యం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ టౌన్ జూన్ 26, ప్రభాతవార్త:**
మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం , మరియు 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ మరియు ఉపకులపతి ఆచార్య కాజా అల్తా హుస్సేన్లు ప్రారంభించారు. సామాజిక బాధ్యతగా చేపట్టిన కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం వేదికగా డిగ్రీ, పీజీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మూడు సంవత్సరాల ఒప్పంద పత్రాలను రిజిస్టర్ ఆచార్య అలువాల రవి వ్యవస్థాపక చైర్మన్ కృష్ణ ప్రదీప్ లు పరస్పరం పంచుకున్నారు. ఈ శిక్షణ తరగతుల్లో నైపుణ్య అభివృద్ధి, మెంటరింగ్ ద్వారా సివిల్స్ పై అవగాహన, ప్రధాన ఉద్దేశాలుగా చరిత్ర నైతిక విలువలు పాలిటి భారతీయ సమాజం పరిపాలన ఆర్థిక వ్యవస్థ మూర్తిమత్వం, అంతర్జాతీయ సంబంధాలు వంటి మొత్తం 12 అంశాలలో విద్యార్థులకు శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. విద్యార్థులు చంచల స్వభావాన్ని వీడి స్పష్టమైన అవగాహనతో సమయపాలన నిరంతర పరిశ్రమతో విజయాలు అందుకోవాలని సూచించారు. అవాంతరాలను అధిగమిస్తూ నిర్మాణాత్మక ఆలోచన విధానాన్ని అలవర్చుకొని విజయ పాదములో ముందుకు సాగాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యత, మానవీయ సమాజ నిర్మాణ లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తమ ఐక్యక అంశాలను గుర్తించి వాటిలో నిష్ణాతులుగా తయారైతే విజయం సొంతమని తెలిపారు. యూపీఎస్సీ సాధనలో తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సహనం, కరుణ, స్వీయ క్రమశిక్షణ వంటి సుగుణాలను అలవర్చుకొని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి యాజమాన్యం ఎప్పుడు సిద్ధమని విద్యార్థులు అధ్యయనంపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సంస్థ చైర్మన్ కృష్ణ ప్రదీప్ మరియు చీఫ్ మెంటర్ భవాని శంకరులు శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను విద్యార్థులకు వివరించారు. స్థిరత్వం , కరుణ సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి అంశాన్ని పలు కోణాల్లో పరిశీలించే నైపుణ్యం శక్తి సామర్థ్యాలు అలవర్చుకున్నప్పుడే యూపీఎస్సీ సాధన సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఆలువాల రవి, స్టూడెంట్ వెల్ఫేర్ మరియు ఇండస్ట్రీ కనెక్ట్ డైరెక్టర్ డా సురేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ సుధారాణి, కె అరుణప్రియ, డా ప్రేమ్ సాగర్, డా మద్దిలేటి, డా లక్ష్మీ ప్రభ, డా అనితా కుమారి, డా ఇందిరా, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆగని మట్టి దందా

**(మొదటి పేజీ తరువాయి..)**

పర్యావరణం,సాగునీటి వనరులు, ప్రజా ఆస్తులు తీవ్రంగాప్రభావితమవుతున్నాయి. ప్రధానంగా జిల్లాలోని రాజపేట,మోటా కొండూరు, అడ్డగుడూరు మండలాల్లోచెరువులను లక్ష్యంగా చేసుకొని నిబంధనలుపక్కన పెట్టి మట్టి తవ్వకాలు, అక్రమ రవాణాలురోజురోజుకీ భయంకర స్థాయికి చేరాయి. నల్ల మట్టి అక్రమంగా జోరుగా తరలిపోతుంది .అనుమతుల పొందేది కొంత అయితే అధికారుల కన్ను సన్నల మధ్యలో అనధికారికంగా దొడ్డి దారిన లక్షల విలువ చేసే నల్ల మట్టి తరలి పోతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి .పచ్చని సంసారాల్లో చిచ్చు పెట్టె తరహాలో నల్ల మట్టి తరలింపు వ్యవహారం జిల్లాలోకొనసాగుతుంది .అడ్డగూడూరు మండలంలో అనుమతుల మేరకు నల్ల మట్టిని తరలిస్తున్న మని ఒక వర్గం ఆరోపిస్తుంటే నిబంధనలకు విరుద్ధంగా నల్లమట్టిని దొడ్డి దారిన ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నరని మరొక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తూ ఆరోపణ లు చేసుకోవడంతో రెండు వర్గాలు ఒకరిపై మరొకరు దాడులు చేసుకునే పరిస్థితి వరకు వెళ్లాయి . ఇటీవల ఒక వర్గం పై మరొక వర్గం దాడి చేసుకుని ప్రస్తుతం ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఈ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం తలెత్తే ప్రమాదం చోటు చేసుకున్నట్లు కనిపిస్తుంది .ఇది ఇలా ఉంటే రాజాపేట మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండానే దర్జాగా నల్లమట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తూ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా పట్టి పడ్డ సంఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. నల్ల మట్టి తరలింపుతో స్థానికప్రజానీకంవ్యతిరేకిస్తున్నప్పటికీ కొంతమంది నేతలు మాత్రం అధికారులపై ఒత్తిడి తెచ్చి పర్మిషన్లను ఇప్పించి మట్టి తరలింపును ప్రోత్స హిస్తున్నారన్న ఆరోపణలు యాదాద్రి జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి నిబంధనలను గాలికి వదిలేస్తూ ఓవర్ లోడ్ తో టిప్పర్లను దారి మళ్లిస్తూ అధికారుల కళ్ళ ఎదుటనే జోరుగా నల్ల మట్టి తరలిపోతున్న ఏమి చేయలేని నిస్సా యస్థితిలో ఉండిపోతున్నారు .

**చల్లూరు రెవెన్యూలో శివారులో నల్ల మట్టి మాఫియా బాగోతం...**

రాజపేట మండలం చల్లూరు గ్రామంలో నల్ల మట్టి అక్రమ రవాణా చేయడంలో మాఫియా రెచ్చిపోయింది. మల్లువాని కుంట శిఖం పరిసరాలలో, దళిత రైతుల పట్టా భూముల నుంచి నల్ల మట్టి వందలాది టిప్పర్ల ద్వారా అర్ధరాత్రి వేళల్లో అక్రమ రవాణా చేయబడుతోంది. ఈ మట్టిని కీసర, బొమ్మలరామారం, కాజీపేట ప్రాంతాలలోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నట్లు సమాచారం.

**అర్ధరాత్రి గుట్టు రట్టు చేసిన 100 డయల్ ఫోన్ కాల్...**

అక్రమంగా మట్టిని తరలిస్తున్న సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు 100కు ఫోన్ చేయగా సంఘటన వెలుగులోకి వచ్చింది. బుధవారం , ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని 23 టిప్పర్లను పట్టుకున్నారు. అక్రమ రవాణా కోసం సిద్ధంగా ఉన్న ఈ వాహనాల వివరాలను నమోదు చేసి, ఫోటోలు తీసి మైన్ శాఖ, జిల్లా కలెక్టర్ కు నివేదికలు పంపారు.

**ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ధీమా వ్యూహం?...**

గురువారం ఇరిగేషన్ శాఖ అధికారుల గాయత్రి బృందం తరలించిన మట్టిపై మెజర్మెంట్ చేపట్టారు. అదే సమయంలో తహసిల్దార్ ఇంద్రకర్ అనిత ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ అధికారులు కూడా మైనింగ్ శాఖకు నివేదిక అందజేస్తున్నారు.

**అధికార పార్టీ నాయకుల అండదండలు చర్యలపై ప్రశ్నార్థక చిహ్నాం...**

చల్లూరు గ్రామ రైతులు, ప్రజల వాదన ప్రకారం, ఈ మాఫియాకు అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకుల మద్దతు ఉండటమే చర్యలు ఆలస్యం కావడానికి ప్రధాన కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి . వాస్తవంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే నష్టాన్ని గుర్తించడంలో అధికారుల నిరక్ష్య్ల స్పష్టంగా కనిపిస్తోంది.

**జరిమానాతో ముగించాలన్న మైనింగ్ శాఖ యత్నం?**

మట్టి తరలింపు లక్షలాది రూపాయల విలువ కలిగినదిగా ఉండగా, మైనింగ్ శాఖ జరిమానా విధించి కేసును మూసివేయాలని భావిస్తున్నట్లు సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి .అంతేగాక, పోలీసుల కస్టడీలో ఉన్న 23 టిప్పర్లను కూడా విడుదల చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్న సమాచారం తెలుస్తుంది



# భవిత కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దాలి

**నల్గొండ టౌన్ జూన్ 26, ప్రభాతవార్త:**
నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రతి ఫౌండేషన్ సౌజన్యంతో ఆధునికరించిన భవిత కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఆయన నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఆధునీకరించిన భవిత కేంద్రాన్ని ప్రారంభించారు. భవిత కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆట వస్తువులు ప్రత్యేక పరికరాలు సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. కేంద్ర నిర్వాహకులతో మంత్రి మాట్లాడుతూ.. ఇంకా ఏమైనా సౌకర్యాలు అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇదివరకే ప్రతి ఫౌండేషన్ ద్వారా 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని ఇంకా ఎలాంటి సౌకర్యాలు కావాలో తెలియజేయాలని కోరగా స్పీచ్ థెరపి ఏర్పాటు చేయాలని వారానికి రెండుసార్లు విద్యార్థులకు స్పీచ్ థెరపీ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలపగా అందుకు మంత్రి అంగీకరించారు. ఆధునికరణ యాక్టివిటీ రూమ్ ఇతర మౌలిక వసతుల పనులకు ప్రదీప్ ఫౌండేషన్ ద్వారా ఇదివరకే 10 లక్షలు మంజూరు చేయగా, జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా మరో ఏడు లక్షల రూపాయలు భవిత కేంద్రంపై వెచ్చించడం జరిగింది. భవిత కేంద్రంలో సౌకర్యాల లోటు లేకుండా చూసుకోవాలని ప్రత్యేకించి ఏసీ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి భోజనం పెడుతున్నారని అడగగా పౌష్టికాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని సెంటర్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అధనపు కలెక్టర్ జే శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఈవో బిక్షపతి, ఎంఈఓ అరుంధతి, ఇతర అధికారులు మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి తదితరులున్నారు

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రకారం ముద్దాల అశోక్ (43) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నర్సింపురం గ్రామం , వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన ఎస్ఐ వృత్తి రీత్యా ఆలమూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆలమూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ సుంకర బ్లెస్సన్ జీవన్ (31) ఆత్రేయపురం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఓ కేసు నిమిత్తం రాజమండ్రి నుండి హైదరాబాదుకు కు వెళ్తున్న క్రమంలో ఎన్ హెచ్ 65 జాతీయ రహదారిపై కోదాడ పట్టణ శివారులోని దుర్గాపురం క్రాస్ రోడ్డు వద్ద లారీనీ వేనకవైపు నుండి కారు ఢీ కొట్టింది. కారులో ఉన్న ఎస్సై ఎం అశోక్, అర్మన్ బ్లెస్సిన్ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందారు. కాగా కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యస్వామి, ప్రైవేట్ డ్రైవర్ రమేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను, గాయపడ్డ వారిని కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిని మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.విషయం తెలుసుకున్న కోనసీమ జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ వి ఆర్ పి బి ప్రసాద్ కోదాడ ప్రభుత్వ ఆస్పత్రిలో మృదేహాలను సందర్శించి వారికి నివాళులర్పించారు. ఆయన వెంట కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఉన్నారు. 2009 బ్యాచ్కు చెందిన ఎస్సై కావడంతో అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణలో తన స్నేహితులు సిఐలుగా విధులు నిర్వహిస్తున్నారు. వారి స్నేహితుడి మరణాన్ని చూసి వారు స్నేహితులు అందరూ కన్నీరు మున్నీరు అయ్యారు.

# చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

రూ 2 లక్షల విలువచేసే 2 తులాల కరిగించిన బంగారం

1సెల్ ఫోన్, స్కూటి స్వాదీనం

వివరాలు వెల్లడించిన నల్లగొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి

**నల్లగొండ ప్రతినిధి, జూన్ 26 , ప్రభాతవార్త :** ఒంటరిగా ఉన్న మహిళ మేడలో బంగారు ఆభరణాలను లాక్కొని వెళ్ళిన ఘటనలో నిందితులను అరెస్టు చేసినట్లు నల్లగొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి తెలిపారు . గురువారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నెల 19 న అప్పాజీపేట గ్రామంలో మేడిపల్లి పార్వతమ్మ అనే వృద్దురాలు తన ఇంటి సమీపంలో చింత చిగురు తెంపుతున్న తెంపు కుంటుంది . ఇంతలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఆమె దగ్గరకు వచ్చి మాట్లాడుతున్నట్లుగా నటిస్తూ వృద్దురాలు బంగారు చైన్ ని లాక్కొని పారిపోయాడు. ఘటన జరిగిన వెంటనే ఆమె మనవడు నామ రాజు నల్లగొండ రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు . కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సిసి కెమెరాల ఆదారంగా చోరీ చేసిన దుండగులు స్కూటి లో పారిపోయినట్లు నిర్ధారించుకుని పోలీస్ శాఖ కి అందుబాటులో ఉన్న సాంకేతిక ను ఉపయోగించి స్కూటి వివరాలు సేకరించారు. వివరాల ప్రకారం నల్గొండ పట్టణం లోని బషీర్ భాగ్ శ్రీకృష్ణ నగర్ కు చెందిన బాపట్ల వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లారు. అక్కడ ఉన్న స్కూటి ఆదారంగా



వారిని విచారించగా బాపట్ల వెంకటేశ్వర్లు అంజమ్మ అను భార్య భర్త లు ఇద్దరు కలిసి నేరం చేసినట్లు అంగీకరించారని డీఎస్పీ కె.శివరాం రెడ్డి వివరించారు. నిందితులనుంచి రూ 2 లక్షల విలువచేసే 2 తులాల కరిగించిన బంగారం, 1సెల్ ఫోన్, స్కూటి స్వాదీనం చేసుకుని రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.సాంకేతిక ను ఉపయోగిస్తూ కేసు ను త్వరతిగతిన ఛేదించిన నల్గొండ రూరల్ ఎస్ఐ సైదా బాబు సిబ్బంది తిరుమలేష్, జానకి రాములు, బాలకోటి , యాదయ్యలను అలాగే కేసును పర్యవేక్షించిన నల్గొండ టూ టౌన్ సిఐ ఎస్ రాఘవ రావు లను , డీఎస్పీ శివరాం రెడ్డి అభినందించారు .

# రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట విఫలం

మాజీ ఎమ్మెల్యే భగత్



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 26:** 18 నెలల కాలంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటి విఫలం చెందిందని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియాలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చూసి గ్రామాల్లో రచ్చబండల వద్ద రైతులు, ప్రజలు నవ్వుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా సంబరాలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు సంబరాలు ఎందుకు నిర్వహిస్తున్నట్లు సమాధానం చెప్పాలని, గత మూడు కార్ల నుంచి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో వేయకుండా రైతులను మోసం చేసినందుకా, ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే ఎకరాకు 15000 ఇస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత ఎకరాకు 12000 ఇస్తూ రైతులన మోసం చేసినందుకు, వ్యవసాయానికి 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు ఇవ్వనందుకా, మరణించిన రైతు కుటుంబాలకు సకాలంలో రైతుబంధు నిధులు ఇవ్వనందుకా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన రైతుబంధు పథకం అమలు చేస్తున్నందుకా దేనికి రైతుబంధు సంబరాలు నిర్వహిస్తుందో రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్సు ఓడించడం ఖాయం అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం కాదు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కురాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, జాటావత్ రవి నాయక్, పట్టణ అధ్యక్షులు వద్దే సతీష్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ జవాజి వెంకటేశ్వర్లు, కామర్ల జానయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, మాజీ ఎంపీటీసీలు ఉర్లగొండ వెంకటయ్య, నర్సింగ్ నరేందర్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్లు సురబి రాంబాబు, పొదిల్ల శ్రీను, రాజేష్ నాయక్, పట్టణ యూత్ అధ్యక్షుడు సైదాచారి,నాయకులు మాతంగి కాశయ్య, దుర్గారావు, దరేబు లింగస్వ, నిడమానూరు పట్టణం అధ్యక్షులు మాచర్ల దాసు, మాజీ కోఆప్షన్ నెంబర్ సలీం, పెద్దవూర యూత్ అధ్యక్షుడు మెండే సైదులు యాదవ్, పెద్దవూర ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు దోరేపల్లి కొండల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరికె సైదులు, శ్రీకర్ నాయక్, బొడ్డు మురళి,రెడ్డి పల్లి జానకి రాములు,పి శ్రీనివాస్,గోపి,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మాదక ద్రవ్యాలను యువత పారదోరాలి: హాలియా సీఐ, ఎస్ఐ



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 26:** మాదకద్రవ్యాల పట్ల చైతన్యవంతంగా ఉండి యువత పారదొరాలని హాలియా సిఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్ లు అన్నారు. గురువారం హాలియాలో మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు లోను కాకుండా వ్యవహరించాలని, గ్రామాల్లో, మీ పరిసరాల్లో ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడుతున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించి మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని సూచించారు. వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, ఎక్స్చేంజ్ సీఐ కల్పన, ఎస్సై సంపత్ కుమార్, కస్తూర్బా ప్రిన్సిపాల్ హైమావతి, కట్టబోయిన అనిల్ కుమార్, గౌనీ రాజా రమేష్ యాదవ్, వర వెంకటరెడ్డి, పోశం శ్రీనివాస్ గౌడ్, నల్లబోతు వెంకటయ్య, భాను ప్రకాష్ రెడ్డి, కోట నాగిరెడ్డి, జూపల్లి శ్రీనివాస్, మదన్ రెడ్డి, ఎడవెల్లి రాంబాబు, కాశోజు ఎల్లయ్య చారి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కి కృషిచేయాలి



**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూన్ 26:** మిషన్ పరివర్తన్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్ లో భాగం గా గురువారం మండల కేంద్రం లో విద్య అధికారి కొనమంచిలి శ్రీనివాస్ ఎస్ ఐ వీరశేఖర్ సహకారం తో గ్రామంలోని అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది అదేవిధంగా డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కి ప్రతి ఒక్కరు క్రియశీల భాగస్వామ్యులు కావాలని అందరి చే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పీడీ సత్యనారాయణ లక్షి మ్మ రాం లెంకలపల్లి బ్రహ్మాచారి అమృతయ్య సాయిబాబా రామ్ మొక్క పరశురామ్ సరోజినీ దేవి గౌసియా పోలీస్ స్టేషన్ సిబ్బంది కేజీబీవీ, గ్రేటవే, ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం

పెద్దవూర జూన్ 26 ప్రభాతవార్త



మండలంలోని ఎంపీపీఎస్ ఏనేమీదిగూడెం పాఠశాల నందు దాతల సహ కారంతో టైలు, బెల్టులు, ఐడి కార్డులు, నోటుబుక్కులు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఎంఈఓ తరి రాము అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసు కోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం, దాతలు సుదర్శన్, అర్జున్ రెడ్డి నజి ముద్దీన్, వెంకట్ రెడ్డి, నె ర్మటి కోటిరెడ్డి, నర్మదా భాస్కర్ రెడ్డి వెంకటరెడ్డి లు ఉన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థుల ర్యాలీ

పెద్దవూర జూన్ 26 ప్రభాతవార్త

యాంటీ డ్రగ్స్ ప్రోగ్రామ్స్ లో భాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం పెద్దవూర మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ



ర్యాలీని నిర్వహించారు.మాదకద్రవ్యాల నిర్మూలనకి అందరూ కృషి చేయాలని, డ్రగ్స్ వాడడం వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వై ప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల అనారోగ్యాల పాలవుతారన్నారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలన సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము,ఏఎస్ఐ వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## మాదక ద్రవ్యాలు లేని సమాజం నిర్మిద్దాం.

**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 26** మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎస్సై ఉప్పు సురేష్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వి నియోగం అక్రమ రవాణా వ్యతిరేక ది న్ో త్్స వా ని న్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన అవగాహన ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి, మత్తు పదార్థాలకు యువత బానిస కాకూడదని వాటి వల్ల దుష్ఫలితాలు ఉంటాయని డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడకూడదని వాటికి బానిస అయితే ఉజ్వల భవిష్యత్తు యువత బుగ్గిపాలు అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జంగాల కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎంఈఓ వెంకన్న, అంకత సత్యం, కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య డి ఈ శ్రీనివాస్,ఆర్ ఐ సందీప్, గంగాధర్, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో యువతు సైనికుల పని చేయాలి



**అనంతగిరి జూన్ 26 ప్రభాత వార్త:**
డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో విద్యార్థులు, యువత సైనికుల్లా పని చేయాలనీ ఎస్సై నవీన్ కుమార్, హై స్కూల్ సలీమా, ఐసీడీఎస్ సూపర్వైజర్ మంగా అన్నారు. గురువారం యాంటీ డ్రగ్స్ వారోత్స వాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ హితం కోసం సామాజిక స్పృహతో డ్రగ్స్ సరఫరాను అరికట్టాల్సి న అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల వ్యక్తుల జీవితాలే కాకుండా ఆయా కుటుంబాలు, దేశం, సమాజం ప్రమాదంలో పడుతుందన్నారు. డ్రగ్స్ అలవాటు ,అడిక్షన్గా మారుతుందని డ్రగ్స్ వాడకుండా ఉండడమే కాకుండా డ్రగ్స్ ఎక్కడ కనిపించినా అరికట్టేందుకు విద్యార్థులు తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల కేంద్ర నాడి వ్యవస్థపై పనిచేసే శరీర అవయవాలతో పాటు మెదడుపై ప్రభావం చూపిస్తుందన్నారు. పిల్లలు ఒత్తిడిని, స్ట్రెస్ ను తట్టుకోలేక వారు డ్రగ్స్ కు బానిసలవుతా రన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు కలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. మత్తును చిత్తు చేద్దాం. డ్రగ్స్ ను నిర్మూలించడంలో విద్యార్థులు సైనికుల పనిచేయాలన్నారు. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో విద్యార్థులు, యువత ముందు వరుసలో ఉండాలని, ఈ క్రమంలోనే విద్యార్థులు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను, విద్యార్థులను చైతన్యం చేయాలని వివరించారు. డ్రగ్స్ వాడకాన్ని అరిక ట్టడంలో విద్యార్థులు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. డ్రగ్స్ సరఫరాతో పాటు వాడకం అంతర్జాతీయంగా టెర్రరిజాన్ని తయారు చేస్తుందని తెలిపారు. డ్రగ్స్ తీసుకున్న విక్రయించిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం విప్పర్ల రమేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలన సమష్టి బాధ్యత గా తీసుకోవాలి



**మునగాల జూన్ 26 ప్రభాతవార్త**
గంజాయి నిర్మూలన సమిష్టి బాధ్యతగా తీసుకోవాలని సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులతో గంజాయి నిర్మలపై ర్యాలీ నిర్వహించి గణపవరం క్రాస్ రోడ్డు లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రగ్స్ తో మానవ జీవితాలు మసకబారి పోతున్నాయి అన్నారు. డ్రగ్స్ నియంత్రణలో విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. విద్యార్థుల యొక్క చుట్టుపక్కల డ్రగ్స్ రవాణా కాకుండా చూసుకోవడంతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించి సమాజంలో డ్రగ్స్ నియంత్రించాలన్నారు. కళాశాల విద్యార్థులు వారి చదువుల ఒత్తిడి తట్టుకోలేక డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలు చిన్నాభిన్న మవుతున్నాయన్నారు. డ్రగ్స్ నియంత్రపై విద్యార్థుల పాత్ర పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పీడతల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఎంపీ ఓ నరేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్, అజయ్ కుమార్, ఏపీఓ శైలజ అంగన్వాడి సూపర్వైజర్ సరిత అంగన్వాడి టీచర్లు సంధ్యారాణి, మాణిక్యం, ఎల్లమ్మ, రూప, మనీ, కమల పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ,ఎల్కేజీ ,యూకేజీ ప్రవేశపెట్టాలి



**మునగాల జూన్ 26 ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ ప్రవేశపెట్టాలని హైదరాబాద్ లోని స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ నవీన్ నికోలస్ కు వినతి పత్రాన్ని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జిల్లేపల్లి. దుర్గాప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 విద్యకు చట్టం ప్రకారం 25!! రాయితీని కల్పించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం కూడా నోటిఫికేషన్ విడుదలచేసి అమలు చేయాలని కోరారు. ఫీజుల నియంత్రణ కమిటీ సత్వరమే నిర్ణయించి ఏ తరగతుల కు ఎంత ట్యూషన్ ఫీజులు తీసుకోవ లో నిర్ణయం చేయాలన్నారు. పేద మధ్యతరగతి పిల్లల జీవన స్థితుల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల మండలాల గ్రామాల ప్రైవేటు పాఠశాలలో చదివే పిల్లలకు వారి జీవన విధానాల ఆధారంగా ఫీజులు నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. నర్సరీ నుండి ఐదో తరగతి వరకు వారి సొంత బుక్స్ పబ్లికేషన్ చేసి 5000 నుండి 15 వేల వరకు బుక్స్ పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న బుక్స్ మాత్రమే ప్రైవేట్ పాఠశాలలో అమలుచేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ ఎందుకు అమలు చేయడం లేదని, అన్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలలో వేల ఫీజులు దోపిడీ జరుగుతుందన్నారు.

## తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి..




**కోదాడ, జూన్ 26, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెదేపా కోదాడ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర నాయకులు నాతాల రామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బయ్యా నారాయణ అధ్యక్షతన నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కోదాడ నియోజకవర్గంలో తెదేపా బలంగా ఉందని, తెలంగాణలో రానున్న ఎన్నికల్లో టిడిపికే భవిష్యత్తు ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసే విధంగా శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తల అభిప్రాయాల మేరకు పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి సైదయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా ముండ్ర రవికుమార్, చల్లా బాబు, సహాయ కార్యదర్శిగా సంపేట బాలకృష్ణ, కార్యదర్శిగా గద్దే వెంకటేశ్వరరావు లను ఎన్నుకున్నారు. బయ్యా నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కొల్లు నరసయ్య, గురవయ్య, శోభన్, చాపల శ్రీను, కోడె వాసు, నాగేశ్వరరావు, కోల్లు సత్యనారాయణ, కోదాటి గురవయ్య, సజ్జ రామ్మోహన్ రావు, చావా హరినాథ్, నెల్లూరు వెంకటేశ్వరరావు, లక్ష్మీ ్మనారాయణ, థామస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ.



**కోదాడ, జూన్ 26, ప్రభాతవార్త:**
వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ కార్యక్రమం లో భాగంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ౹104తి సూచన మేరకు గురువారం నాడు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (శ్రీనగర్ కాలనీ) లోని విద్యార్థులకు నోటు పుస్తకాలు వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్ సి బెలిదే భరత్ కుమార్, ఐ పి సి చల్లా విజయ శేఖర్, జడ్ సి వంగవీటి నాగరాజు, డి పి వో ఇమ్మడి సతీష్ బాబు, ఉపాధ్యక్షులు చిత్తలూరి భాస్కర్, గుడుగుంట్ల సాయి, పాఠశాల హెడ్ మాస్టర్ డి. భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు సింధు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



## రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ఆరోపణలు

**నడిగూడెం, జూన్ 26, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ నాయకులు తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ఏపి సీఎం చంద్రబాబు నాయుడుపై అసత్య ఆరోపణలు చేయడం తగదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో చేసుకొన్న చీకటి ఒప్పందం మేరకు ఆనాటి తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిన విషయమేనని చెప్పారు. ఆ నిజాన్ని కప్పిపుచ్చి చంద్రబాబు నాయుడుపై బురదచల్లి, సెంటిమెంట్ రాజకీయాలను రెచ్చగొట్టాలనే ప్రయత్నాలను మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు, ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు మెడకు చుట్టుకుంటుండగా ప్రజల దృష్టిని మరల్చేందుకే బీఆర్ఎస్ నాయకులు చంద్రబాబు నాయుడుపై తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నిజాలను, వాస్తవాలను గ్రహించి తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కొరకు, తెలుగు రాష్ట్రాల ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు సంపూర్ణ మద్దతునిస్తూ రెండు రాష్ట్రాల ప్రజలు అండగా నిలవాలని కోరారు.

## డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ



**నడిగూడెం, జూన్ 26, ప్రభాతవార్త:**
యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా స్థానికంగా గురువారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అన్నారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం చేయడం అందరి బాధ్యత అంటూ నినాదాలు చేశారు. డ్రగ్స్ మహమ్మారిని దరి చేరదీయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్, తాసిల్దార్ సరిత, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వాణి , ఎంపీడీవో హరి సింగ్, డాక్టర్ హరినాథ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులు

**నడిగూడెం, జూన్ 26, ప్రభాతవార్త:**
రత్నవరం గ్రామం నుండి నడిగూడెం వరకు రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నిత్యము ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వాహనాల రద్దీ అధికమైంది. సింగిల్ రోడ్డుకు తోడు వాహనాలు రద్దీ పెరగడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు రహదారి విస్తరణ కు నిధులు మంజూరు చేయించడంతో పనులు వేగవంతమయ్యా యి. రహదారి విస్తరణతో ప్రజల ఇబ్బందులు తొలగ నున్నాయి. నిజంగా ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. నడిగూడెం , రామాపురం, తెల్లబె ల్లి, సిరిపురం, కోదాడ, మునగాల తదితర గ్రామాలకు పెద్ద సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. సింగిల్ రోడ్డు కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విస్తరణతో రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. కాగిత రామచంద్రపురం నుండి బరాకత్ గూడెం వరకు రహదారి విస్తరణ పనులు సాగుతున్నాయి.

## పాల సంఘం చైర్మన్ గా పైళ్ళ సుదర్శన్ రెడ్డి

**మోటకొండూర్ జూన్ 26 ప్రభాతవార్త**



నాంచారి పేట గ్రామంలో మూడోసారి పాల సంఘం చైర్మన్ గా గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైళ్ళ సుదర్శన్ రెడ్డి ఎన్నికైనారు. డైరెక్టర్లు గంధ మల్ల లింగస్వామి, పీసరి పెంటారెడ్డి, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, గందమల్ల ఇస్తారి, బచ్చే ఐలయ్య, సామ మల్లా రెడ్డి, బచ్చే గణేష్, పైళ్ళ దయాకర్ రెడ్డి లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఇనుగంటి సత్యనారాయణ శర్మ పైళ్ల విఠల్ రెడ్డి, పైళ్ల సుధాకర్ రెడ్డి, పైళ్ల ప్రసన్నకుమార్ రెడ్డి, పైళ్ల రమేష్ రెడ్డి, పీసరి మల్లారెడ్డి, పైళ్ల లింగారెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, కంది వెంకట్రామిరెడ్డి, గంగదారి రమేష్, పైళ్ల మల్లారెడ్డి, ముస్కు పుల్లారెడ్డి, పైళ్ల జంగారెడ్డి, గంధమల్ల యాదయ్య, నల్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

*భువనగిరి రూరల్ జూన్ 26 ప్రభాతవార్త*

:జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఉన్న సమస్యలపై అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పేషెంట్లకు తరచుగా ఎదురవుతున్న సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు సమయపాలన పాటించకుండా పేషంట్ల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరించడం, ఐసీయూలో రోగులకు అవసరమయ్యే పరికరాల అందుబాటులో లేనందున ఎమర్జెన్సీ సమయంలో గాంధీ ,ఉస్మానియా ఆసుపత్రులకు తరలించడం చేస్తున్నారని, టెస్టుల పేరుతో ప్రైవేట్ హాస్పిటల్ లకు రెఫర్ చేస్తున్నారని, ఆసుపత్రిలో నిర్మాణం జరుగుతున్నటువంటి రెండవ ఫ్లోర్ బిల్డింగును త్వరగా పూర్తిచేసి పేషంట్ల సౌకర్యార్థం వార్డులను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో సీజనల్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా



ఉండాలని, ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోగులకు అందించే భోజనం మెనూ ప్రకారం పోషకాలతో కూడిన ఆహారం అందించాలని అన్నారు. సమస్యల పరిష్కారం పై దృష్టి సారించి నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు మాయరాణి, పట్టణ కమిటీ సభ్యులు గంధ మల్ల బాలమణి, కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఫర్టిలైజర్ దుకాణ యజమానులు అందించాలి

*వలిగొండ జూన్ 26 ప్రభాతవార్త:*

రైతులకు నాణ్యమైన విత్తనాలను ఫెర్టిలైజర్, విత్తన విక్రయ దుకాణాల యజమానులు అందించాలని ఏడిఏ నీలిమ ఆదేశాలు జారీ చేశారు. నకిలీ విత్తనాల అరికట్టడంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా గురువారం మండలంలోని విత్తన,ఫెర్టిలైజర్ దుకాణాలలో జిల్లా విత్తన స్క్వాడ్ బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.తనిఖీలలో భాగంగా ఆయా దుకాణాలలో గల విత్తనాలను పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగినది. తదుపరి దుకాణ యజమానులకు నకిలీ విత్తనాలను అమ్మితే పిడి యాక్ట్ చట్టం కింద చట్ట ప్రకారం పర్యావసనాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించడం జరిగింది. అదేవిధంగా రైతు సోదరులు విత్తనాలను లైసెన్సు ఉన్నటువంటి డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేసి రసీదును పంటకాలం



పూర్తయ్యేంతవరకు భద్రపరచుకోవాలని రైతులకు సూచించడం జరిగినది. ఈ తనిఖీలలో ఎంఏఓ పద్మ,ఎంఏవో అంజని దేవి ఆయా దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్లీల చిత్రాలు విడుదల చేస్తే కఠినంగా శిక్షించాలి

*భువనగిరి రూరల్ జూన్ 26 ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ఆదేశాలతో సంస్థ కార్యదర్శి మాధవిలత గురువారం జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల చిన్నారుల అశ్లీల వీడియో చిత్రాలను పంపిన వారిపై కేసులు రిజిస్టర్ అయ్యాయని, ఇది నాగరిక సమాజం సిగ్గు పడే చర్యలని, వీటిని నివారించటానికి జిల్లా వ్యాప్తంగా అనేక అవగాహన కార్యమాలు నిర్వహించాలని సూచించారు. బాలలపై జరుగుతున్న అకృత్యాలను నివారించటానికి కఠిన చర్యలు తీసుకోవాలని, శాఖ పరంగా కార్యాచరణ రూపొందించటానికి తగు సూచనలు చేసారు. జిల్లా వ్యాప్తంగా వైకల్యంతో ఉన్న చిన్నారులను గుర్తించి వారికి సర్టిఫికెట్ లను జారీచేయటానికి, పల్స్ పోలియో క్యాంపులను నిర్వహించటానికి సంబంధిత శాఖలు ప్రతీ గ్రామములో ఇంటి ఇంటి సర్వే నిర్వహించాలని కోరారు. ఇటీవల జిల్లా విద్యా శాఖ వారు చేసిన సర్వేలో దాదాపుగా 2430 మంది చిన్నారులు వివిధ వైకల్యంతో బాధపడుతున్నట్లు గుర్తించారని,ఒక్కొక్క గ్రామములో వైకల్యం ఉన్న చిన్నారులకు వైద్య సదుపాయాలు, వైకల్య ధృవీకరణ



పత్రాలు అందచేయటం, పల్స్ పోలియో క్యాంపులు నిర్వహించటం చేయాలని, సంబంధిత శాఖలు న్యాయ సేవా సంస్థకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షురాలు బండారు జయశ్రీ, సభ్యులు శివరాజు, రుద్రమదేవి, ఇస్తారి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు, డి సి పి ఓ కవిత, జిల్లా మానసిక వైద్య అధికారి డాక్టర్ ప్రీతి స్వరూప్, డిఎంహెచ్వో ప్రోగ్రాం అధికారి వీణ, బి ఆర్ బి కోఆర్డినేటర్ సిహెచ్ అనంతలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*ఆత్మకూరు(ఎం) జూన్ 26 ప్రభాతవార్త:*

పట్టణాలను తలపించేలా పల్లెల అభివృద్ధి, గ్రామ అభివృద్ధితో ఆదర్శం వైపు అడుగులు ఆత్మకూరు(ఎం) మండలం వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. గురువారం మండలంలోని తుక్కాపురం, కూరెళ్ళ, పుల్లయ్య గూడెం, కప్రాయిపల్లి, రాఘవపురం, దుపెల్లి నర్సపురం, లింగరాజు పల్లి గ్రామాలలో సీసీ రోడ్లు కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి కప్రాయిపల్లి గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఒక్కరి ఊహకు అందని ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చినఘనతత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి గ్రామం ఆదర్శం వైపు అడుగులు వేస్తుందన్నారు. ప్రజల క్షేమం కోసం నిరంతరం తపించే సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి, దుప్పెల్లి ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న డిజిటల్ క్లాస్ రూమ్ పరిశీలించి, ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు విద్యార్థులు కోరిన మేరకు నూతన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి లావణ్య, డిప్యూటీ తాసిల్దార్ సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జున్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తండా మంగమ్మ , మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## అర్హత గల విద్యార్థులకె బి.ఎ.ఎస్ అడ్మిషన్లు ఇవ్వాలి

*భువనగిరి రూరల్ జోన్ 26 ప్రభాతవార్త:*



అర్హత గల విద్యార్థులకే బెస్ట్ అవైలబుల్ స్కీం మొదటి తరగతికి అడ్మిషన్లు ఇవ్వాలని రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్ గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బిఏఎస్ పథకంలో జాయిన్ అవుతున్న విద్యార్థులకు బోనఫైడ్ సర్టిఫికెట్(నర్సరీ+ఎల్.కె.జి +యు.కె.జి) ఉంటేనే సీట్లు ఇవ్వాలని కోరారు. కొంతమంది రాజకీయ నాయకులు జీవోలో బోనఫైడ్ ఇవ్వాలనె ఒత్తిడికి తలోగ్గి అధికారులు అనర్హులకు సీట్లు కేటాయించొద్దని అన్నారు.

## పాముకాటుతో వృద్ధురాలి మృతి

*రామన్నపేట, జూన్ 26 ప్రభాతవార్త*

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గట్టు చంద్రమ్మ (75) అనే ఉద్ధాలు గురువారం మధ్యాహ్నం సమయంలో పాము కాటుకు గురైంది. గమనించిన చుట్టుపక్కల వాళ్ళు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయగా పరిస్థితి విషమించడంతో నల్లగొండలోని ప్రభుత్వాసుపత్రికి హుటాహుటిన తరలించారు. చికిత్స పొందుతూ చంద్రమ్మ మృతి చెందినట్లు అక్కడ వైద్యులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ బద్దుల ఉమా రమేష్ ప్రభుత్వాన్ని కోరారు

## గంధమల్ల రవి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన కల్లూరి

*భువనగిరి, జూన్ 26ప్రభాతవార్త*



మండలం సైదాపురం గ్రామానికి చెందిన గంధమల్ల రవి ఇటీవల యాదగిరిగుట్టలో ఆత్మహత్య చేసుకొని మరణించగా గుంవారం కుటుంబాన్ని పరా మరి ్శంచిన బిఆరెస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి రవి కి ఇద్దరు ఆడపిల్లలు అని తెలిసి వారి ఉన్నత చదువుల కొరకు 50 వేల రూపాయల ఆర్థిక సాయం చేసి పిల్లలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైదాపురం గ్రామశాఖ అధ్యక్షులు నంద సిద్దులు, మాజీ ఎంపీటీసీ బీర్ల మహేష్, మాజీ వార్డు సభ్యులు కుమార్, మాసాయిపేట బిఆర్ఎస్ నాయకులు బండ సిద్దులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

*అడ్డగూడూరు, జూన్ 26 ప్రభాత వార్త:*

నకిలీ విత్తనాలు రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని యాదగిరిగుట్ట ఏడీఏ శాంతినిర్మల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధనలక్షి ్మ, ఉప్పుల శ్రావణ్ కుమార్, కాంచనపెల్లి గ్రామంలోని కిసాన్ అగ్రిమాల్ ఫెర్టిలైజర్ దుకాణాలను డివిజనల్ స్క్వాడ్ బృందం తనిఖీ చేశారు. సీడ్ స్టార్ రిజిస్టర్స్, బిల్ పుస్తకాలు సరిగా నమోదు చేయాలని సూచించారు. రైతులకు బిల్లు రసీదు అందించాలని దుకాణదారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగ చారి, పోచంపల్లి ఏవో శైలజ, యాదగిరిగుట్ట ఏవో సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## కట్ట కృష్ణ సేవలు మరువలేనివి :

కల్లూరి బొమ్మలరామారం జూన్ 26 ప్రభాతవార్త : కీర్తిశేషులు కట్ట కృష్ణ గౌడ్ సేవ లు మరువలేవని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలో కీర్తిశేషులు కట్టా కృష్ణ గౌడ్ ఎనిమిదవ వర్ధంతిని వారి కుమారుడు కట్ట శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మాజీ సర్పంచ్ మాజీ సింగల్ విండో చైర్మన్ గా ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో

# ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**చింతపల్లి,జూన్26,ప్రభాతవార్త:**
ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీర్చిదిద్దేవిదంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడివో సుజాత అన్నారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఆధ్వర్యంలో ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత.మోడల్,కెజిబివి ప్రిన్సి పాల్,ప్రధానోపాద్యాయులతో సమావేశం నిర్వహించారు.ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంతలు,మొక్కలు నాటడం,పాఠశాల పరిశుభ్రతపై అవగాహ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు.పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పరిసరాలలో చెత్త చెదారంలేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని,ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని,ప్రతి పాఠశాల పరిసరాలతోపాటు టాయిలెట్స్,తరగతి గదులు పరిశుభ్రంగా ఉండాలని, అందుకు ప్రధానోపాద్యాయులు చర్యలు తీసుకోవాలని



కోరారు.వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున నీటినిల్వలుపాఠశాల ఆవరణలో లేకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుక చర్యలు చేపట్టాలని,పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.పాఠశాలలకు ఈ విద్యా సంవత్స రంలో శౌచాలయ పారిశుధ్య చర్యలు,పాఠశాల ప్రాంగణ పరిశుభ్రత,మొక్కలకు నీరు పోసే ఖర్చులతోకం సరిపడా ప్రత్యేక గ్రాంటును ప్రభుత్వం కేటాయిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధుల కేటాయింపు జరుగుతుందన్నారు.మద్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు సామాజిక దూరం పాటించాలని,విద్యార్థులు చేతులు కడుక్కునే స్థలంలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని,ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.భోజన సమయంలో విద్యార్థులు సబ్బుతో చేతులు కడుక్కునేలా ప్రధానోపాద్యాయులు చూడాలన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మకంతో వారి పిల్లలను పాఠశాలకు పంపిస్తారని,ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వహించకుండా పూర్తి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.పాఠశాలలో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాల్సి అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా పలు పాఠశాలల ప్రధానోపాద్యాయులు పాఠశాలలో మురుగుదొడ్లు,నీటివసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.అదేవిదంగా కెజిబివి పాఠశాలకు కాంపౌండ్‌వాల్ లేక బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎస్ఓ వాసవి ఎంపిడివో దృష్టికి తీసుకెళ్లారు.త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఎంపిడివో తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరుడు అంజయ్య,ఏపివో శౌరిరెడ్డి,చింతపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణమ్మ,వివిద పాఠశాలల ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**కొండమల్లేపల్లి,26జూన్,ప్రభాతవార్త:**
డ్రగ్స్ మత్తు పదార్థాల వాడకాన్ని యువత వ్యతిరేకించాలని సిఐ రాజు,ఎస్ఐ అజ్మీర రమేష్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా విద్యార్థులతోకలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇటీవల యువత గంజాయి,తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. వాటిని వాడటంవల్ల



అనారోగ్యంపాలై జీవితం అంధకారం అవుతుందని తెలిపారు.యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని,క్రమశిక్షణతో కూడిన చదువువల్ల ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని అన్నారు. విద్యార్థులు గంజాయి,నార్కోటిక్ డ్రగ్స్ ,మత్తుపానియాలవల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకోవాలన్నారు. కొండమల్లేపల్లి సర్కిల్ పరిధిలో డ్రగ్స్‌రహిత వాతావరణం నెలకొల్పేందుకు ప్రత్యే దృష్టి పెట్టడం జరిగిందన్నారు.డ్రగ్స్ ,గంజాయిరహిత ప్రాంతంగా మార్చడంకోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు,ఉపాద్యాయ బృందం, పోలీస్ సిబ్బంది,స్థానిక ప్రజలు, ప్రముఖులు, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**చింతపల్లి,జూన్26,ప్రభాతవార్త:**
ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్స వాన్ని జయప్రదం చేయాలని చింతపల్లి మండల ఉపాధ్యక్షుడు నల్ల కాశయ్యమాదిగ పిలుపునిచ్చారు.గురువారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జూలై 7న ఆవిర్భావ దినోత్స వ వేడుకల సందర్భంగా జరిగే జెండా ఆవిష్కరణలను అన్ని వర్గాల ప్రజలతో ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు.జూలై 7నాటి ఎమ్మార్పిఎస్ ఏర్పడి 30 వసంతాలు పూర్తి చేసుకుంటుందని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పిఎస్,అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణ జెండా గద్దెల నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు.ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఉధ్యమానికి సహకరించిన అన్ని కులపెద్దలను పార్టీలకు అతీతంగా ఆహ్వానించి సత్కరించడం జరుగుతుందన్నారు.



## భూమి ఆక్రమణలో ఐదుగురికి జరిమానా విధించిన న్యాయస్థానం

**గట్టుప్పల్,26జూన్,ప్రభాతవార్త:**
2017 ఫిబ్రవరిలో గట్టుప్పల్ గ్రామానికి చెందిన మోదుగు అల్వాల్‌రెడ్డి ఫిర్యాదుమేరకు నమోదైన కేసులో న్యాయస్థానం తీర్పు వెలువరించింది.ఫిర్యాదుదారుడు తన భూమిలో కడ్డీలు,డ్రిప్ పైపులు ధ్వంసం చేసి నష్టం కలిగించినట్లు చేసిన ఫిర్యాదులో కేసులో విచారణ అనంతరం నిందితులైన ఐదుగురు వ్యక్తులు మోదుగు సుఖేందర్‌రెడ్డి,మోదుగు సందీప్‌రెడ్డి,మోదుగు దిలీప్‌రెడ్డి,మోదు తిర్మల్‌రెడ్డి,మోదుగు నిర్మలమ్మకు 4నెలల జైలుశిక్ష,ఒక్కొకరికీ 5,500 చొప్పున మొత్తం రూ.27,500 కోర్టు జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

## బిసి రిజర్వేషన్‌లకు చట్టబద్ధత లేకుండా ఎన్నికలు నిర్వహించవద్దు



**గట్టుప్పల్,26జూన్,ప్రభాతవార్త:**
బిసిలకు 42శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర కల్లు గీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం గట్టుప్పల్ మండలం,తెరటుపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిల రిజర్వేషన్‌లపై ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించడం బిసిలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసినట్టేనని, రిజర్వేన్‌లకు అసెంబ్లీలో ఆమోదం లభించినా,కేంద్రాన్ని ఒప్పించడానికి చేసే ప్రయత్నాలు శూన్యంగా ఉన్నాయన్నారు

.హైకోర్టు తీర్పుమేరకు మూడునెలల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా,తమిళనాడు తరహాలో చట్టబద్ధత కల్పించే దిశగా రోడ్ మ్యాప్ రూపొందించాలని కోరారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేపడతామన్నారు

.ఈ సమావేశంలోఓ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మహ్మద్ యూసఫ్,చండూరు మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు గోరిగె సత్తయ్య,బిఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మండల కృష్ణ,పార్టీ నాయకులు చెరుకుపల్లి వెంకటయ్య,పగిళ్ల సైదులు,బిసి నాయకుడు వీరమల్ల మల్లేష్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**చండూరు,26జూన్,ప్రభాతవార్త:**
మాదకద్రవ్యాలకు విద్యార్థులు,యువత దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్ఐ కురుమ నాయక్ అన్నారు.గురువారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్స వం సందర్భంగా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోగల డాన్‌బోస్కో కళాశాలలో ఎస్ఐ సిబ్బందితో కలిసి విద్యార్థులకు



అవగాహన కార్యక్రమం నిర్వహించి,ప్రతిజ్ఞ చేయించారు.మాదకద్రవ్యరహిత సమాజం కోసం యువత కృషి చేయాలని ,చెడు వ్యసనాలకు,చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు.గంజాయి తాగినా,సరఫరా చేసినా కఠిన శిక్షలు,జరిమానా ఉంటాయని, యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కావద్దని,మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, అందుకోసం కష్టపడి చదవాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్,ఫాదర్ విల్స న్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్వ్యరహిత జిల్లాగా నిర్మించడమే లక్ష్యం



**చింతపల్లి,26 జూన్,ప్రభాతవార్త:**
జిల్లాను మదాకద్రవ్యరహిత జిల్లాగా నిర్మించడమే లక్ష్యంగా పోలీస్‌శాఖ పని చేస్తుందని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు.యువత,విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటుపడకుండా అవగాహన పెంపొందించే దిశగా అవగాహనర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ మాయలో పడి యువత శక్తియుక్తులను వృధా చేసుకోవద్దని,డ్రగ్స్ కు దూరంగా ఉండి,దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల న్నారు.మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. .యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,స్నేహితులు,దగ్గరివారు ఎవరైనా వాటికి అలవాటుపడితే వారిని మంచిదారిలోకి తీసుకురావడం మన బాధ్యత అన్నారు. .తల్లిదండ్రులు,ఉపాద్యాయలు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నతస్థాయిలో స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలుపాఠశాలల ఉపాద్యాయులు,విద్యార్థులు,గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు అండగా వివిఆర్ ఫౌండేషన్



**చింతపల్లి,26జూన్,ప్రభాతవార్త:**
నిరుపేద విద్యార్థులకు అండగా వివిఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్‌రాములు అన్నారు. కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యార్థినీలకు యూనిఫామ్స్ ,షూస్ కొనుగోలు నిమిత్తం రూ.6వేలు ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపేలా చేస్తున్నం దుకు ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ కొంత సమయం సమాజ సేవకు కేటాయించాలని కోరారు.సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని తెలిపారు.ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు మంచి లక్ష్యంతో క్రమశిక్షణతో ఉన్నత విద్యను పూర్తి చేసి సమాజానికి,కుటుంబానికి ఆదర్శంగా చేయూతగా నిలవాలని కోరారు.నిరుపేద విద్యార్థులకు అండగా వివిఆర్ ఫౌండేషన్ ముందుంటుందన్నారు.పాఠశాల ప్రధానోపాద్యాయులు అనంతరెడ్డి మాట్లాడుతూ ముమ్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఫౌండేషన్ చైర్మన్‌ను కోరారు.పాఠశాల తరుపున ధన్యవా దాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆలీ, జెల్ల నర్సింహ,పాఠశాల ఉపాద్యాయిని,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# లయన్స్ సేవలు ప్రశంసనీయం

## నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం లో నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

**నకిరేకల్ .ప్రభాతవార్త. జూన్ 26** నకిరేకల్ నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూపేద ప్రజలకు ఉపయోగపడే సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ లు ముందంజ లో ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు బుధవారం పట్టణం లోని లక్ష్మీ మినారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు అందజేసే సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు ఎలెక్ట్ లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రే పాల మదన్ మాట్లాడుతూఈ వినూత్న సేవా కార్యక్రమాలు చేపట్టాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా రేపాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా ఎన్. సూర్య చందర్రావు కోశాధికారిగా అండెం వెంకన్న, సెంటినియల్ క్లబ్ అధ్యక్షుడిగా కందాల ప్రేమ్ నాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కే. వెంకట్ రెడ్డి, కోశాధికారిగా ఎస్ బాబు రెడ్డి, నవ్య క్లబ్ అధ్యక్షురాలుగా ఎన్. రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా డి. పద్మజ, కోశాధికారిగా వై. రఘునమ్మ తదితరులతో ఫాస్టు డిస్టిక్ గవర్నర్ డాక్టర్ వై. మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం



చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్టిక్ గవర్నర్లు కేవీ ప్రసాద్, కోడె సతీష్ వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి , క్లబ్ అధ్యక్షుడు ప్రకాష్ రావు ఎర్ర శంబు లింగారెడ్డి జోన్ చైర్మన్ బుడిగే శ్రీనివాస్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్రావు ప్రోగ్రాం చైర్మన్ యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, ఐఎంఏ నకిరేకల్ శాఖ అధ్యక్షులు డాక్టర్ రాపోలు రఘునందన్, ప్రతినిధులు బాణాల రామ్ రెడ్డి, డి. సూర్య కుమార్, బొల్లం కృష్ణమూర్తి, సోమ యాదగిరి, కందాల నారాయణరెడ్డి, కోటగిరి రమేష్, టీ ప్రభాకర్ రావు దైద రవీందర్ ఎస్ మురళి , కౌన్సిలర్ గాజుల సుకన్య, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, బి. ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.




## టీబీ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

*చిట్యాల రూరల్, జూన్ 26, ప్రభాతవార్త :*



టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఈసం వెంకటేశం అన్నారు. టీబీను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టీబీ ముక్త్ భారత్ 100 రోజుల కార్యాచరణలో భాగంగా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గురువారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన 409 మందికి పరీక్షలు చేయగా, వీరిలో ఏడుగురిని ఎక్స్ రే పరీక్షల కోసం 102 అంబులెన్స్ ద్వారా పటిష్ఠమైన వైద్య సేవల కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అలాగే 20 మందికి నాట్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించారు. మిగతా వారికి బిపి, షుగర్ తదితర సాధారణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందించారు. టీబీని పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థాయిలో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిరంతరం సాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నర్సింగ్ రావు, టి.బి సూపర్వైజర్ అజయ్, సూపర్వైజర్ వెంకట రమణ, గ్రామ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ మాధవి, ఆరోగ్య కార్య కర్తలు స్వరాజ్యలక్ష్మి ్మ, రిబ్కా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రహిత జిల్లాయే మిషన్ పరివర్తన

### ర్యాలీలో పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ సతీష్





**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 26** కేతేపల్లి మండల పరిధిలోని ఈరోజు సబ్ ఇన్స్పెక్టర్ ఉప్పల సతీష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అన్నారు, జిల్లా ఎస్పీ శరత్ పవర్ ఆదేశాల మేరకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల లో రహిత సమాజం కోసం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు, విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని హైస్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ నుండి ర్యాలీ చేపట్టారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేతేపల్లి శ్రీనివాసరావు, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, పోలీస్ సిబ్బంది వారు, ఉపాధ్యాయుల సిబ్బంది, వెంకటరెడ్డి, అమరేందర్ రెడ్డి ,వెంకటేశం, సత్య నారాయణ, ఇందిరమ్మ, హరిత లక్ష్మి, భాగ్యలక్ష్మి, యాదమ్మ ,తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దు

### కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్




**కట్టంగూర్, జూన్ 26, ప్రభాతవార్త,** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించడంతో పాటు మానవహారం చేపట్టి డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మునుగోటి రవీందర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్ రహిత నల్లగొండ లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత, విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వేయాలన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ శాఖ చేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంబటి అంజయ్య, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు ఎం.ఏ.గఫూర్, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## మురికి కాలువ పనులు పూర్తి

### కాంట్రాక్టర్ ని అభినందించిన మున్సిపాలిటీ సిబ్బంది...!!



**ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 26** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి బాబా దేవాలయం తర్వాత 100 పడకల ఆసుపత్రి స్టేడియం మధ్య నుంచి వెళుతున్న మురికి కాలువ పనుల తొందరగా పూర్తి చేసినందుకు మున్సిపాలిటీ సిబ్బంది వారు కాంట్రాక్టర్ రాజుకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈగౌతం రాజ్, కాంట్రాక్టర్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ బానిసలు కావద్దు

*చిట్యాల, జూన్ 26, ప్రభాతవార్త*




డ్రగ్స్ రహిత జిల్లాగా లక్ష్యంగా జిల్లా ఎస్పీ శరత్ పవర్ మిషన్ పరివర్తన్ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా గురువారం స్థానిక సిఐ నాగరాజ్ ఆధ్వర్యంలో జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అమ్రిన్ నసీహ, ఏ ఎస్ ఐ వెంకటయ్య, పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి మాధవి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుల ఔదార్యం.. వైద్యానికి ఆర్థిక సాయం

**చిట్యాల రూరల్, జూన్ 26, ప్రభాతవార్త :**మానవతా విలువలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో తమతో కలిసి చదువుకున్న ఓ మిత్రుడు కష్టాల్లో ఉన్నాడని తెలుసుకుని స్నేహితులు ఆర్థిక సాయం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన బయ్య రవి అనారోగ్యంతో బాధపడుతూ ఓఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పెద్దకాపర్తి జడ్పీ ఉన్నత పాఠశాల పెద్దకాపర్తిలో 1985 86 విద్యాసంవత్సరంలో ఆయనతో పాటు కలిసి పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు గురువారం ఆసుపత్రికి వెళ్లి రవిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలతో మెరుగైన వైద్యం తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం అతడి భార్యకు రూ. 30వేలు నగదును ఆర్థిక సాయం అందజేశారు. ఏ కష్టం వచ్చినా తాము బాసటగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పొట్లపల్లి శ్రీను గౌడ్, పొట్లపల్లి వెంకన్న గౌడ్, గంగాపురం భాస్కర్ గౌడ్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ శుక్లా ఆదర్శనీయుడు

*చిట్యాల, జూన్ 26,ప్రభాతవార్త*



రోదసిలోకి అడుగుపెట్టిన రెండవ భారతీయుడు శుభాష్ శుక్లాకు పట్టణం లోని ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనను అభినందిస్తూ సెల్యూట్ చేశారు. గురువారం పాఠశాల ప్రార్థన సమయంలో భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ శుభాష్ శుక్లా విజయానికి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ వ్యవహర్త పెద్ది నరేందర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత ఖ్యాతిని చాటి చెప్పిన శుభాష్ శుక్ల భారతీయులందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్రా బిక్షం రెడ్డి, నమ్ముల ఆనందకుమార్, షేక్ షేమిమున్నీసా బేగం, పుల్లెంల సంతు, గణేష్, ఎస్ జ్యోతి, ఎం ధనలక్ష్మి, ఆసియా, ఎం మాధవి, కే మోనిక, ఎస్ కీర్తి, ఎన్ లింగస్వామి, బి స్వప్న, బి సంపూర్ణ పాల్గొన్నారు.

## రోగులకు పండ్ల పంపిణీ

*చిట్యాల, జూన్ 26, ప్రభాతవార్త*



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వట్టిమర్తి గ్రామానికి చెందిన ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ తన పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన హరికృష్ణ తన పుట్టినరోజు సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లా చారి, శివ సాయి, శ్రీకాంత్ తదితరులున్నారు.

# ప్రజా ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికై కృషి చేస్తున్నది

### రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ రూరల్ జూన్ 26, ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం అయన నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, అప్పాజీపేట గ్రామంలో అప్పాజీపేట నుండి మిర్లోని గూడెం వరకు కోటి రూపాయల సిఆర్ఆర్ నిధులతో నిర్మించనున్న బీటి రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం చెప్పినదే కాకుండా చెప్పని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ముఖ్యంగా అన్ని గ్రామాలలో రహదారి సౌకర్యంతో పాటు, చెరువుల పటిష్టత వంటివి చేపట్టడం జరిగిందని, రైతు సంక్షేమంలో భాగంగా రుణమాఫీ, రైతు భరోసా, రైతులకు మద్దతు ధర కల్పించడం ,సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్న మన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే6 గ్యారంటీలను అమలు చేశామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,



రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పరిమితి 10 లక్షల వరకు పెంచడం, ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ చెరువు కట్ట పటిష్ఠతకు అంచనాలను రూపొందించి పంపించాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిధర్, డిఈ రమేష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# క్లాక్ టవర్ సెంటర్లో యాంటీ డ్రగ్స్ వారోత్సవం ముగింపు కార్యక్రమం

### జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






**నల్గొండ టౌన్ జూన్ 26, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ శాఖ, సంక్షేమ శాఖ సంయుక్తంగా నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి నిర్వహించిన యాంటీ డ్రగ్స్ వారోత్సవాల ముగింపు ర్యాలీని రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సభలో రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. కరోనా తర్వాత డ్రగ్స్ వినియోగం పెరిగిందని, విద్యార్థులు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండకూడదు" అనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసం నల్గొండలో రూ.34 కోట్లతో స్కిల్ సెంటర్ నిర్మిస్తున్నట్టు వెల్లడించారు. త్వరలో ఈ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు చెప్పారు. విద్యార్థులు 20 ఏళ్ల వరకూ చదువు, క్రీడలు, యోగాకు ప్రాధాన్యత ఇవ్వాలని, సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగించే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను 'ప్రతీక్ ఫౌండేషన్' ద్వారా కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడికక్కడే కట్టడి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# లక్ష ఎకరాల లక్ష్యాన్ని నెరవేరుస్తా -మంత్రి కోమటిరెడ్డి

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 26*

బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా ఇచ్చిన మాట ప్రకారం లక్ష ఎకరాల లక్ష్యాన్ని నెరవేరుస్తానని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం లోని బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ కింద, కుడి, ఎడమ కాలువల కింద తక్కిన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేస్తే నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ విషయంలో రైతులు సహకరించి త్వరితగతిన భూములను అప్పగించాలని, తద్వారా కాల్వ పనులను వేగవంతం చేసి పూర్తి చేసి రిజర్వాయర్ కింది లక్ష ఎకరాలకు సాగు నిరూ అందించేందుకు ప్రభుత్వానికి వీలవుతుందని తెలిపారు. గురువారం ఆయన బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా గత డిసెంబర్ 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రిజర్వాయర్ ను ప్రారంభించి రిజర్వాయర్ కింది భూములకు సాగునీరు అందించడం జరిగింది. మూడు నెలల క్రితం కూడా ఒకసారి సాగునీటిని విడుదల చేయగా, బుధవారం ఒక పంపును, గురువారం మరో పంపును రెండు పంపులను



ఆన్ చేసి పానగల్ ఉదయ సముద్రం నుండి నీటిని బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్లోకి నింపుతున్నారు. రెండు రోజుల్లో దాదాపుగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండనుంది. సుమారు 960 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్ లోకి రానుంది. గతంలో లాగే ఈ సంవత్సరం రైతులు పంటలు సాగు చేసుకునేందుకు, అలాగే చెరువులు నింపుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెంచేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైతులతో మంత్రి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లెముల కింద అనుకున్నట్లు గానే లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అయితే ఇంకా 1800 ఎకరాల భూసేకరణ మిగిలిపోయి ఉందని, ఈ భూములను త్వరి తగతిన ప్రభుత్వానికి అప్పజెప్పితే కాలువలను త్వరగా తవ్వడం జరుగుతుందని, తద్వారా అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని రైతులతో అన్నారు. భూములు అప్పగించిన రైతులకు చెల్లింపులలో జాప్యం చేయొద్దని పక్కనే ఉన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శ్రీనివాస్ రెడ్డి, స్థానిక తహశిల్దార్ ఎల్.వెంకటేశ్వర్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నాయకులు బండ సాగర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వడ్డె భూపాల్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, జెరిపోతుల భరత్, బొడిగె స్వామి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు.

# ఓపెన్ ,టెన్త్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూలై 26:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే టెన్త్, ఇంటర్ లో హెచ్ ఈ సి, సి ఈ సి గ్రూపులలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ జార్జి లు ఈ ప్రకటన ద్వారా తెలిపారు. తిరుమలగిరి ఉన్నత పాఠశాలలోని స్టడీ సెంటర్లో ఈనెల జూలై 15వ తేదీ వరకు అర్హత కలిగిన వారు అందరూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత సంవత్సరం జరిగిన ఓపెన్ టెన్త్ ,ఇంటర్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని గుర్తు చేశారు. ఇతర వివరాలకు 6300016466 నెంబరు సంప్రదించాలని కోరారు.

## నల్లగొండ వార్త

# నిరంతర శ్రమతోనే విజయాలు సాధ్యం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 26** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, మరియు 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎంజియు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్లు గురువారం ప్రారంభించారు. సామాజిక బాధ్యతగా చేపట్టిన కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం వేదికగా డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ అందించనున్నారు. మూడు సంవత్సరాల కొనసాగనున్న ఈ శిక్షణ కార్యక్రమ ఒప్పంద పత్రాలను రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్ లు పరస్పరం పంచుకున్నారు. ఈ శిక్షణ తరగతుల్లో నైపుణ్య అభివృద్ధి, మెంటరింగ్ ద్వారా సివిల్స్ పై అవగాహన, ప్రధాన ఉద్దేశాలుగా, చరిత్ర నైతిక విలువలు, పాలిటి, భారతీయ సమాజం, పరిపాలన, ఆర్థిక వ్యవస్థ మూర్తిమత్వం మరియు అంతర్జాతీయ సంబంధాలు వంటి మొత్తం 12 అంశాలలో విద్యార్థులకు శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ విద్యార్థులు చంచల స్వభావాన్ని వీడి స్పష్టమైన అవగాహనతో సమయపాలన నిరంతర పరిశ్రమతో విజయాలు అందుకోవాలని సూచించారు. అవాంతరాలను అధిగమిస్తూ నిర్మాణాత్మక ఆలోచన విధానాన్ని అలవర్చుకొని విజయపదంలో ముందుకు సాగాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యత, మానవీయ సమాజ నిర్మాణ లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తమ ఐచ్ఛిక అంశాలను గుర్తించి వాటిలో నిష్ణాతులుగా తయారైతే విజయం సొంతమని తెలిపారు. యూపీఎస్సీ సాధనలో తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సహనం, కరుణ, స్వీయ క్రమశిక్షణ వంటి సుగుణాలను అలవర్చుకొని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి యాజమాన్యం ఎప్పుడు సిద్ధమని విద్యార్థులు అధ్యయనంపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సంస్థ చైర్మన్ కృష్ణ ప్రదీప్ మరియు చీఫ్ మెంటర్ భవాని శంకరులు శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను విద్యార్థులకు వివరించారు. స్థిరత్వం, కరుణ సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి అంశాన్ని పలు కోణాల్లో పరిశీలించే నైపుణ్యం శక్తి సామర్థ్యాలు అలవర్చుకున్నప్పుడే యూపీఎస్సీ సాధన సాధ్యమని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు అధ్యాపకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఆలువాల రవి, స్టూడెంట్ వెల్ఫేర్ మరియు ఇండస్ట్రీ కనెక్ట్ డైరెక్టర్ డా॥సురేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్. సుధారాణి, కె. అరుణప్రియ, డా॥ప్రేమ్సాగర్, డా॥మద్దిలేటి, డా॥లక్ష్మీ ప్రభ, డా॥అనితా కుమారి, డా॥ఇందిర తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 (ప్రభాతవార్త)

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్ అన్నారు. గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు మాకే నామ్ ఏక్ పేడ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎన్‌జివోస్ కాలనీలో బిజెపి నాయకులతో కలిసి మొక్కను నాటి ఆయన మాట్లాడుతూ పర్యావరణంలో అనేక మార్పులకు కారణం కాలుష్యం పెరగడమే అని కాలుష్యం నివారణకు కృషి చేస్తూనే పర్యావరణంలో భాగస్వాములై ప్రతి ఒక్కరు మొక్కను నాటి వచ్చదనం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండా గోపి,పైడిమర్రి విజయ్, నాగేంద్రచారి,చుక్క హరీష్,బత్తుల ఉపేందర్,బల్వంత్‌సింగ్,యల్లావుల సోమరాజు,ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 (ప్రభాతవార్త)



నిత్యం ప్రజాసేవలో భాగంగా పట్టణంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించే సిబ్బంది వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకొని వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యాలను కాపాడుకోవాలని మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలో టౌన్‌హాల్‌లో మున్సిపాల్టీ వంద రోజుల అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా లింగగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బందిచే హెల్త్ క్యాంప్ నిర్వహించి మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చేందుకు నిత్యం కృషి చేసే కార్మికులు ఆరోగ్యాల విషయంలో తగు జాగ్రత్తలు పాటించడంతో పాటు వైద్యులు ఇచ్చిన సూచనలు పాటించి వారిచ్చే మందులను క్రమం తప్పకుం డా వాడుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ఆరు నెలలకొకసారి ఖచ్చితంగా రక్త, గుండె వంటి ఇతర పరీక్షలు చేయించుకొని జాగ్రత్త పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగగిరి వైద్య సిబ్బంది డాక్టర్ వేణుగోపాల్,డాక్టర్ యశ్వంత్,సిహెచ్‌వో పద్మ,శానిటరీ ఇన్‌స్పెక్టర్ మేరిగ అశోక్,ఇందిరాల రామకృష్ణ,ఎన్. శ్రీధర్‌రెడ్డి,వి. అజయ్,నాగిరెడ్డి,విజయ్,ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం వేడుకలకు ఆహ్వానం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 (ప్రభాతవార్త)



పట్టణంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది నిర్వహించే మొహ ర్రం పండుగ (పీర్లపండుగ) ఉత్సవా లకు పట్టణ సిఐ జి.చర మంద రాజు, ఏఎస్ఐ బల రాంరెడ్డిలతోపాటు 28వ తేదిన జరిగే 3వ షర్బత్‌లో చందమామ పీర్లను తీసే వేడుకలో పాల్గొనాలని పలువురు గౌడ సంఘం నాయకులను గురువారం పీర్ల ఉత్సవాల ముజా వర్ ఎస్‌కె.సైదా ఆహ్వానించారు. గౌడసొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్‌తోపాటు బాలె బోయిన సత్యనారాయణ,దొంతగాని వెంకటేష్ గౌడ్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు,బంటు నర్సయ్యగౌడ్,చెనగాని సైదులు గౌడ్, వల్లపుదాసు శ్రీనుగౌడ్,పాండు గౌడ్,వరుశురాంగౌడ్‌లను ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో ముజావర్లు మొయిన్,నాగులు, నవాబ్‌జాని, నయిమ్, పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రతా సూత్రాలను పాటించాలి

మేళ్లచెరువు జూన్ 26 (ప్రభాతవార్త)

మహ సిమెంట్ ప్రాంగణంలో గురువారం విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో ప్లాంట్ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరు విద్యుత్ భద్రతా సూత్రాలను పాటించాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. విద్యుత్ వాడకం, భద్రతపై, జాగ్రత్తల పై తయారు చేసిన ప్రాథమిక సూత్రాల కరపత్రములను ఆవిష్కరించారు. జూలై 2వ తేది వరకు విద్యుత్ జాతీయ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాలలో పాల్గొని విద్యుత్ వాడకం, భద్రతపై, ప్రమాదాల నివారణ గురించి అవగాహన పెంచుకోవాలని కోరారు.

# నిధులు రాక నిండా మునిగాం

**-పనులు పూర్తిచేసినా విడుదల కానీ నిధులు**
**- అధికారుల మాట విన్నాం.. అప్పుల బారిన పడ్డాం**
**-చేసిన ఎంబీ లకు ఫండ్స్ రావు. పూర్తియిన పనులకు ఎంబీలు చేయరు.**
**-కాళ్లు అరిగేలా తిరిగినా.... కనికరం చూపించడం లేదు**
**-ఉన్నత అధికారుల ఆదేశాలు బేఖాతరు ఓ.మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవేదన**

గరిడేపల్లి, జూన్ 26, (ప్రభాతవార్త)

:సూర్యాపేట జిల్లాలో అధిక అతిపెద్ద గ్రామపంచాయతీ..... రాజకీయంగా రాటు తేలిన గ్రామంగా రాష్ట్ర చరిత్రలో చోటు చేసుకున్న గ్రామపంచాయతీ..... అలాంటి గ్రామ పంచాయతీకి ఒక మహిళ సర్పంచిగా ఎన్నికై..... అభివృద్ధి లక్ష్యంగా ఉన్నతాధికారుల ఆదేశాలు ఆశయంగా.... గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి రాష్ట్ర, జిల్లాస్థాయి అవార్డులు పొంది ఆదర్శంగా నిలిచింది ఆ మహిళా సర్పంచ్.....అంతా బాగానే ఉంది అభివృద్ధి చేసింది మంచి పేరు సాధించింది గ్రామానికి అవార్డులు తెచ్చిపెట్టింది ఇంకేం కావాలి మరోసారి పోటీల్లో నిలబడితే ఆ మహిళ లేదా మహిళ కుటుంబమే ఎన్నికల్లో సర్పంచి పదవిని కైవసం చేసుకుంటుంది అన్న పేరు గ్రామంలో సంపాదించింది..... కానీ అభివృద్ధి పేరుతో చేసిన పనులు..... జిల్లా రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా నమ్మి గ్రామంలో మంజూరైనఅన్ని అభివృద్ధి పనులను నిబంధనల మేరకు పూర్తి చేసి నేడు అప్పుల పాలయ్యింది..... చేసిన పనులకు నిధులు విడుదల గాక అందరికీ ఆదర్శంగా నిలిచిన ఆ మహిళా సర్పంచి కుటుంబం రోడ్డున పడే పరిస్థితి నెలకొంది...... ఇది సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది.... తాజా మాజీ సర్పంచిగా ఉన్న జోగు సరోజినీ దేవి తన భర్త ఆశయాలకు అనుగుణంగా తన కుటుంబం సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడి మంచి పేరు తెచ్చుకుంది దాంతోపాటు అప్పులు కూడా వెంటబెట్టుకుంది..... ప్రభుత్వం మంజూరు చేసిన పనులన్నీ జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో పూర్తిచేసి 18 నెలలు దాటినప్పటికీ నేటికీ వాటికి సంబంధించిన నిధులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు సదరు మహిళా సర్పంచి జోగు సరోజినీ దేవి గురువారం విలేకరుల ముందు తన పరిస్థితిని వివరించారు.. చాలా పనులకు ఎంబీలు చేసినప్పటికీ బిల్లులు విడుదల కాలేదని, మరికొన్ని పనులు పూర్తయిన నెలలు దాటుతున్న ఉన్నత అధికారులు ఆదేశాలు



జారీ చేసిన కిందిస్థాయి సిబ్బంది మాత్రం ఎం బి లు పూర్తి చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులకు కొన్ని నిధులను విడుదల చేసి మరికొన్ని నిధులను విడుదల చేస్తాం మీరు పనులు పూర్తిచేయడని జిల్లా స్థాయి ఉన్నతాధికారులు భరోసా ఇవ్వటంతో నమ్మి అభివృద్ధి పనులన్నీ అప్పులు తీసుకొచ్చి పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. కానీ బిల్లులు విడుదల కాకపోవడంతో అధికారుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోవాల్సి వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పొనుగోడు గ్రామంలో మంజూరైన అభివృద్ధి పనులలో భాగంగా ఇప్పటికే పూర్తయిన పనులకు రావలసిన బిల్లులు ఒక కోటి 60 లక్షలు ఉన్నాయని ఆమె తెలిపారు. మంజూరైన పనులకు తప్పనిసరిగా నిధులు విడుదలవుతాయని జిల్లా ఉన్నతాధికారులు హామీ ఇవ్వడంతో అప్పులు తెచ్చి పనులు పూర్తి చేయడం జరిగిందని తీరా ఇప్పుడు బిల్లులు విడుదల కావడం రోజురోజుకు ఆలస్యం అవుతుండడంతో తన కుటుంబం మొత్తం ఆందోళనతో ఉంటున్నామని తెలిపారు. పాఠశాలలో 15 లక్షలతో టాయిలెట్స్ నిర్మించగా ఎంబిలు పూర్తయినప్పటికీ ఇంతవరకు బిల్లులు రాలేదని తెలిపారు. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం పూర్తయినప్పటికీ నిధులు విడుదల కాలేదన్నారు. 25 లక్షలతో నిర్మించిన కబరస్థాన్ పూర్తయినప్పటికీ నిధులు విడుదల కాలేదన్నారు. 10 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయిందని నిధులు మాత్రం విడుదల కాలేదని తెలిపారు.



ఇక గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ ఎఫ్ సి, 15 వ ఫైనాన్స్, జనరల్ ఫండ్ 50 లక్షలు విడుదల కావాల్సి ఉందన్నారు. 60 లక్షలతో ఇంకుడు గుంతలు, గోబర్ గ్యాస్, మురికి కాలువలు నిర్మాణం చేపట్టగా వాటిని పూర్తి చేసినప్పటికీ 30 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసి మిగిలిన 30 లక్షల రూపాయలు పనులు పూర్తి చేసిన వెంటనే నిధులు విడుదల చేస్తామని జిల్లా ఉన్నతాధికారులు చెప్పడంతో పనులు పూర్తి చేయడం జరిగిందని ఆయన ఇప్పటివరకు ఆ పనులకు సంబంధించిన 30 లక్షల రూపాయలు నిధులు విడుదల చేయడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 30 లక్షల పనులు పూర్తయినప్పటికీ వాటికి సంబంధించిన ఎంబీలు నమోదు చేయడంలో కూడా కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈ విషయంపై ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఎంబీలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆమె తెలిపారు. ఇలా మొత్తం కోటి 60 లక్షల రూపాయల కు సంబంధించిన బిల్లులకు ఎంపీలు అయిన వాటికి ఎంబీలు కాని వాటికి కూడా నిధులు విడుదల కాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన చెందుతున్నామని ఆమె విలేకరుల ముందు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి పూర్తిచేసిన పనులకు సంబంధించిన అన్ని బిల్లులను విడుదల చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రజా, రైతు సంక్షేమం లో రేవంత్ కాంగ్రెస్ సర్కార్ విఫలం

హుజూర్ నగర్ టౌన్, జూన్ 26, (ప్రభాతవార్త) :

ప్రజా, రైతు సంక్షేమం విషయంలో రేవంత్ కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫ లమైం దని పలువురు బి ఆర్ ఎస్, మలిదశ ఉద్యమకా రులు అన్నారు. గురువారం హుజూర్ నగర్ లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు బందును రైతులకు 3 సార్లు ఎగ్గొట్టి రైతు బంధు సంబురాలు చేసుకోవడం పట్ల ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రైతు భరోసా సంవత్సరానికి ఒక ఎకరానికి 15వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 12 వేల రూపాయలు ఇస్తున్నారని విమర్శించారు. అనాడు కెసిఆర్ పెండింగ్ ప్రాజెక్ట్ లను రన్నింగ్ ప్రాజెక్ట్ లు గా



మారిస్తే, ఈ రేవంత్ మాత్రం రన్నింగ్ ప్రాజెక్ట్ లను పెండింగ్ ప్రాజెక్ట్ లుగా మారుస్తూ వికృత ఆనందం పొందుతున్నా రని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట విఫలం అయింద ని రాబోవు రోజులలో రేవంత్ ప్రభు త్వానికి రైతులు, సబ్బండ వర్గాల ఉద్యమానికి బలికాక తప్పదు అన్నా రు. ఎలక్షన్ లో మహిళలకు ఇచ్చిన నెలకు 2500 రూపాయల హామీని వెంటనే అములు తో పాటు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన 250 చదర పు గజాల ఇంటి హామీని వెంటనే అములు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి సంవత్స రం దాటిన ఎన్నికలు నిర్వహించలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ అని హైకోర్టు మొట్టికాయ వేసిందన్నారు ఈ కార్యక్రమం లో మలిదశ ఉద్యమ, బిఆర్ఎస్ నాయకులు దొడ్డ నర్సింహా రావు, నగేష్ రాథోడ్, ముల్కలపల్లి రాంబాబు,కోలా శ్రీనివాస్ గౌడ్,శీలం వెంకీ, గోబ్బి రాము, మేరిగ సాయి, హన్ను బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలి

*మిర్యాలగూడ, జూన్ 26 ప్రభాతవార్త*

ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడి అరికట్టడంలో విద్యాశాఖ పూర్తిగా విఫలమైందనిబిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ అన్నారు. గురువారం బిసి సంఘం అధ్వర్యంలో స్థానిక ఎంఇఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్‌తో కలిసి అయన మాట్లాడుతూప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని, ప్రైవేట్ పాఠశాలలయాజమాన్యాలు విద్యార్థులనుండి స్కూల్ ఫీజులు, బుక్స్, యూనిఫామ్, టైబెల్ట్‌ల పేరిట లక్ష రూపాయలు దోచుకుంటున్నారన్నారు. ప్రతి పాఠశాలలో ఫీజుల పట్టిక నిర్వహించాలని, ప్రైవేట్



పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యంపైచర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున అందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, నరేష్, సాంబయ్య, ఉపేందర్, రమేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. .

## డ్రగ్స్ పై యువత కు అవగాహన

*మాడుగులపల్లి, జూన్ 26ప్రభాత వార్త*

జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని, ఎస్ ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో పోలీసులు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించి,యువత, డ్రగ్స్ కు మత్తు పదార్దాలకు దూరంగా ఉండాలని, మండలంలో ఎక్కడైనా మత్తు కు సంబందించిన గంజాయి, డ్రగ్స్ లాంటి హానికరం పదార్ధదాలను వినియోగిస్తున్నట్లయితే,తమ దృష్టికి తీసుకురావాలని, మండల కేంద్రం లో ర్యాలీ అనంతరం మాట్లాడారు.డ్రగ్స్ రహిత జిల్లా లో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమం ,ఏఎస్ఐ జాఫర్,పోలీస్




సిబ్బంది,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, నవోదయ పాఠశాల విదర్దులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు..దాతలు సహకరిస్తే కోర్సు పూర్తిచేసేందుకు అవకాశం.

*మిర్యాలగూడ. జూన్ 26 ప్రభాతవార్త*



పేద విద్యార్థికి అత్యున్నతమైన ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చింది.ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో కోర్సు పూర్తికి వెనకంజ వేస్తున్నారు.అందుకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి.మి ర్యాలగూడ పట్టణానికి చెందిన కుర్ర శివ వరలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు.పెద్ద కుమారుడు ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతుండగా రెండవ కుమారుడు కుర్ర అభిరామ్ ఇంటర్ పూర్తి చేశారు.కాగా ఇటీవల విడుదలైన జాతీయ స్థాయి మెయిన్స్ పరీక్షలో అభిరామ్ 82!! పర్సెంటేల్ తో కేరళ రాష్ట్రం కొట్టాయంలో ట్రిపుల్ ఐటీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సీటు సాధించారు. ఒకటి నుండి 7వ తరగతి వరకు అభ్యాస స్కూల్ లో చదవగా,8నుండి 10వరకు బకాల్వాడ ఉన్నత పాఠశాలలో చదివారు.ఇంటర్ లో 75!! మార్కులతో ఉత్తీర్ణత సాధించగా జాతీయ స్థాయి మెయిన్స్ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సాధించారు.కాగా ఆర్థిక పరిస్థితి సహకరించక కోర్సు పూర్తికి ప్రతి ఏడాది 1.70 లక్షలు ఫీజులు చెల్లించాలని పేర్కొనడంతో సతమతమోతున్నారు.నాలుగేళ్ల కోర్సు కు 6లక్షల రూపాయలకు పైగా ఖర్చు అవుతుండగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సు కావడంతో ల్యాబ్ ట్యాప్ కా వాల్సి వుంటుందని విద్యార్ధి కుర్ర అభిరామ్ తెలిపారు. దాతలు సహకరిస్తే భవిష్యత్ లో కంప్యూటర్ ఇంజనీర్ అయి పేద తరగతి ప్రజలకు అవసరమైన సహాయసహకారాలు అందజేస్తానని చెప్పారు.సహాయం చేసే దాతలు 91 79952 59310 ఫోన్ నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

*మిర్యాలగూడ, జూన్ 26 ప్రభాతవార్త*




డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణములో విద్యార్థులు భాగస్వాములు కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి అలివేలు మంగమ్మ,వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డిలు పేర్కొన్నారు. డ్రగ్ వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా గురువారం వాడపల్లి దామరచర్ల పాఠశాలలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. 1500 మంది విద్యార్థు లతో డ్రగ్స్ వినియోగం చేయబోమంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చెడు వ్యసనాలకు దూరంగా మంచి అలవాట్ల ను అలవర్చుకొని ఉపాధ్యా యులు సూచించిన అంశాలను ఆచరించి,మంచి పౌరులుగా ఎదిగి సమాజా నికి ఉపయోగపడాలని కోరారు.చెడు స్నేహం వలన మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు బుగ్గిపాలు చేసుకోకూడదని, తల్లిదండ్రులు గురువులు నేర్పేనైతిక విలువలను పాటించి సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. అనంతరం మానవహారం నిర్వహించి డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్ ప్రధానోపాధ్యా యులు బండా వెంకటరెడ్డి,ఏ ఎస్ ఐ జోజి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఠాగూర్ సురేంద్ర సింగ్, ప్రత్యేక అధికారిని అరుణ, ఏపియం దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలి.

*మిర్యాలగూడ. జూన్ 26 ప్రభాతవార్త*

బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలని మిర్యాలగూడ ఎం ఈఓ బాలు నాయక్ కోరారు. గురువారం మండ ల ం లోని చింతపల్లి ప్రాథమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థుల ప్రార్ధన లో పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్చి ఉచిత విద్య సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాలనీలో ప్రభుత్వ పాఠశాల లేనందున తల్లి దండ్రుల వినతిని అధికారుల దృష్టికి తీసుకెళ్లతానన్నారు. దాతలు సహకరిస్తే పాఠశాల ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి శ్రీ. ఉపాధ్యాయులు సరిత తదితరులు పాల్గొన్నారు



## యువత మేలుకోడ్రగ్స్ మానుకో

*రామన్నపేట, జూన్ 26 ప్రభాతవార్త*



యువత మేలుకోడ్రగ్స్ మానుకో అంటూ రామన్నపేట నిగిడాల వెంకటేశ్వర్లు యువతను ఉద్దేశించి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ మానుకో జీవితం అద్భుతంగా మలుచుకో అంటూ, డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు వంటి విషయాలపై విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ మాలె వెంకట్ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పుప్పల నరసింహారావు దొడ్డి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## పర్మిషన్ లేని పాఠశాలలను సీజ్ చేయాలి

*మిర్యాలగూడ, జూన్ 26 ప్రభాతవార్త*



పర్మిషన్ లేని పాఠశాలలను సీజ్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండజిల్లా కమిటి సభ్యులు మూడావత్ జగన్‌నాయక్ అన్నారు. గురువారం మిర్యాలగూడ డివిజన్ ఎస్ఎఫ్ఐ కమిటిఅధ్వర్యంలో డిఎఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యం తమ ఇష్టానుసారంగా అకర్షణీయమైన పదాల పేర్లతో వేలాది రూపాయలతో పుస్తకాలనువిక్రయిస్తున్నారని, స్కూల్ యూనిఫామ్ స్కూళ్లలోనే విక్రయిస్తున్నప్పటికీ సంబంధిత విద్యాధికారులు పట్టించుకోవడం లేదన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికి పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించాలని, రెండు జతల యూనిఫాంఇవ్వాలని, లేని పక్షంలో అందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బిస్మిల్లా, మోహన్, సర్ధార్‌రాజు, బన్నీ, సిపాయి తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ, జూన్ 26 ప్రభాతవార్త*



జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని స్థానిక ద్లికాత్ మర్చంట్‌అసోసియేషన్ అధ్యక్షులు నీలా మోహన్‌రావుకు మిర్యాలగూడ క్లాత్ మర్చంట్ అసోసియేషన్‌అధ్వర్యంలో గురువారం సమ్మె నోటీస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడి,ప్రధానకార్యదర్శి దైద దేవయ్య, సహాయ కార్యదర్శి రఘుకుమార్, కోశాధికారి సుబ్బారావు,సభ్యులు నక్క సైదులు, బంటు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు తొలి బోనం

*భువనగిరి రూరల్ జూన్ 26 ప్రభాతవార్త*

:రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ దేవతలకు తొలి బోనం సమర్పించే ఆనవాయితీలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని గ్రామ దేవతలకు కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తొలి బోనం ఎత్తి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. అమ్మవార్లకు కుమ్మర్లు సమర్పించే నైవేద్యంతో రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు తాడూరు అంజయ్య మేస్త్రి,కార్యదర్శి తాడూరి బాల శంకర్, కోశాధికారి తాడూరి రాజ్ కుమార్, కుమ్మర సంఘం గౌరవ అధ్యక్షులు తాడూరి కిష్టయ్య, తాడూరు చంద్రయ్య, మరికొండ మల్లేష్, తాడూరు సత్యనారాయణ, తాడూరి పోచయ్య, చిన్నగారి కృష్ణ,కొలిచిలిమి మల్లికార్జున్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతం శెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, సూర్వి శ్రీనివాస్ గౌడ్, పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నర్సింహా, మాజీ కౌన్సిలర్ లు, కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి..

*నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోనిపీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నత పాఠశాలలో పదవ తరగతి గణితశాస్త్రంలో 92 మార్కులకు పైగాసాధించిన ఐదుగురు విద్యార్థులకుగణితఉపాధ్యాయుడు కొణతం వెంకటరెడ్డి తండ్రి కొణతం సత్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఒక్కొక్కవిద్యార్థికి 10,000 వేల రూపాయల చొప్పున మొత్తం 50,000 రూపాయల నగదు బహుమతి ని ప్రధానోపాధ్యాయులు బట్టు మధు చేతులమీదుగా గురువారం అందజేశారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలముందు విద్యార్థులలో పోటీతత్వాన్నిపెంచి చైతన్యపరచి ఉత్తమఫలితాలు సాధించేందుకు ఈ నగదుబహుమతినిప్రకటించి అందజేసిఉత్తమ ఫలితాలుసాధించేందుకు తమవంతుసహకరించిన గణిత ఉపాధ్యాయులు కొణతం వెంకట్ రెడ్డి అభినందనీయులని పేర్కొన్నారు, అనంతరం నగదు బహుమతి అందజేసిన గణిత ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డిని ఘనంగా సన్మానించారు, నగదు బహుమతిని పొందిన విద్యార్థులు పాల్వాయికీర్తన, బానోత్ మనోజ్, షేక్ ఇమ్రాన్, సంతోష్, కీర్తి లను అభినందించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి అన్నపూర్ణ నరసింహారావు నాగమణి మాధవి అరుణ్ ఎన్ వెంకటేశ్వర్లు భానుమతి జానయ్య బికోజి యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాలు సాహెబ్ సరస్వతి నాగేష్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు

*నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లో ని విశ్రాంత ఉద్యోగుల భవనంలో గురువారం సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ఈ నెల జన్మించిన నరజాల కృష్ణారావు. పోతుగంటి సత్యనారాయణ. ఇంజమూరి లక్ష్మి ్మ ఎండి దుర్గన్న లను పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు కు ఎలాంటి పి ఆర్ సి లు గాని డీఏలు గాని ఇవ్వడం లేదనిపార్లమెంట్ లో ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లును ఉపసంహరించు కోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో చావా వీరభద్రరావు పి శ్రీరామ్ రెడ్డి జి రామస్వామి బి బుద్ధారెడ్డి జి సైదిరెడ్డి పి.వి.రమణారావు లక్ష్మారెడ్డి జి ఎస్ బోస్ వెంకటేశ్వర్లు తెరిసా తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

*నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలనిబిఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎం డి షోయాబ్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్,బిఆర్ఎస్ వి హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు లు డిమాండ్ చేశారు, బి ఆర్ ఎస్ వి బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ పాఠశాలలో టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉన్నాయని,కనీసం ఆడపిల్లలు వాడుకునే బాత్ రూంలకు డోర్లు కూడా సరిగా లేవని, ఆవేదన వ్యక్తం చేశారు, క్రీడా ప్రాంగణాలు అపరిశుభ్రంగా ఉన్నాయని,పాఠశాలలు ప్రారంభించి సుమారు 20 రోజులు అవుతున్న పాఠ్యపుస్తకాలు అందించలేదని, యూనిఫార్మ్స్ ఇంకా అందలేదని, వెనువెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఉత్తంకుమార్ రెడ్డి మంత్రిగా ఉన్నటువంటి జిల్లాలో పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉండటం, హేయమైన చర్య అని అన్నారుఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ వి జిల్లా నాయకులు ఇంజమూరి రాజేష్,పెరుమాళ్ళ సతీష్,జింకల భాస్కర్,భార్గవ చారి,గోల్కొండ వెంకటేష్,ఇరుగు సుమంత్,మడుపు విజయ్ కుమార్,పర్వతం చంద్రగిరి,జోసఫ్, రవి,మధు, శేఖర్ సతీష్,నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరిన 100 రోజుల ప్రణాళిక



*నేరేడుచర్ల 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం గురువారం 25వ రోజు కు చేరింది స్థానిక 5వ వార్డులోని ఎన్ టి ఆర్ నగర్ లో తడి చెత్త – పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేశారు,నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు వీధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించటం జరిగినది. అట్టి వార్డుకు సంబందించిన వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటిని క్లోరిన్ పరీక్షలు చేశారు,ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ఆర్ ఓ జి. శ్రీనివాస రావు గారు, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావనసభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత టోల్గేట్ కోసం పోస్ట్ కార్డు ఉద్యమం

*నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త*




జడ్చర్లభద్రాచలం జాతీయ రహదారిపై కల చిల్లేపల్లి టోల్గేట్ వద్ద 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల వాహనదారులకు ఉచిత టోల్గేట్ సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాంత్రి నలబాధ ఉత్తంకుమార్ రెడ్డి కి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నేరేడుచర్ల సామాజిక కార్యకర్తలు సుంకర సుంకర కుమార్ .యారవ సురేష్ లు పోస్ట్ కార్డు ద్వారా ఉద్యమాన్ని గురువారం ప్రారంభించారు కేంద్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరి టోల్ గేట్ విషయంలో పార్లమెంటు సాక్షి గా 20 కిలోమీటర్ల పరిధిలోని ప్రతి వాహనదారునికి ఉచిత టోల్గేట్ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రకటించారని. కొన్నిచోట్ల ఉచిత ప్రయాణానికి అనుమతులు లభించినప్పటికీ చిల్లేపల్లి టోల్గేట్ యాజ మాన్యం మాత్రం దానికి నిరాకరించడంతో నేరేడుచర్ల పట్టణ మరియు మండల 20 కిలోమీటర్ల పరిధిలోని వాహనదారులతో రెండు పర్యాయాలు ధర్నాలు, రాస్తారోకోలు, విన్నపాలు సమర్పించినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని నేరేడుచర్ల పరిధిలోని వాహనదారులు నిత్యం ఏదో ఒక అవసరం కోసం మిర్యాలగూడకు వెళుతూ వస్తూ ఉంటారని , పెట్రోల్ బారానికి తోడు అదనంగా 85 రూపాయల టోల్గేట్ రుసుము చెల్లించాల్సి వస్తుందన్న ఆవేదనలో వాహనదారులు ఉన్నారని ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్తే కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలన్న ఉద్దేశంతో వాహనదారుల బాధలు తెలియపరిచేందుకే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు, మంత్రి ఉత్తమ్ చొరచూపి వెంటనే సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.




## నేడు బెట్టైతండా, జాన్ పహాడ్ లిఫ్ట్ పనులను పరిశీలించనున్న మంత్రి ఉత్తమ్...



*పాలక వీడు జూన్ 26 ప్రభాతవార్త*

పాలకవీడు మండలంలో నిర్మిస్తున్న బెట్టే తండా, జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను ఈనెల 27న శుక్రవారంరాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించనున్నట్లు పాలకవీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్ లు గురువారం తెలిపారు. గురువారం బెట్టే తండా సమీపంలో ఏర్పాటు చేయనున్న హెలిపాడ్ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ2041 ఎకరాల గిరిజన రైతుల భూములను సస్యశ్యామలం చేసేందుకు మూసీ నదిపై 33.90 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులతో పాటు, జాన్ పహాడ్ వద్ద కృష్ణా నదిపై 10వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 302 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. హెలిపాడ్ పరిశీలించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ వి సుబ్బారావు, ఆర్ అండ్ బి ఈఈ సీతారాములు , డిఇ రమేష్, ఏఈ ప్రీతి, ఎస్సై సురేష్ రెడ్డి , బెట్టైతండా గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు నగేష్ నాయకులు నాగరాజు, శోభన్, బండావత్ శ్రీను నాగేశ్వరరావు, వినోద్, విక్రం తదితరులు పాల్గొన్నారు

## ఏరియా హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్, సిబ్బందిని వెంటనే నియమించాలి.




*హుజూర్ నగర్ టౌన్, జూన్ 26, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ ఏరియా వంద పడకల హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్, వైద్య సిబ్బందిని వెంటనే నియమించా లని అఖిల భారత ప్రజాతంత్ర మహి ళా సంఘం జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకట చంద్ర డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యం లో హుజూర్ నగర్ ఏరియా హాస్పటల్లో సంఘం ఆధ్వ ర్యంలో పరిశీలన అనంతరం ఆమె మాట్లాడుతూ వంద పడకల హాస్పి టల్ లో నలుగురు ఎండి స్పెషలిస్టు డాక్టర్ల కొరత ఉందని డిఎంఓ ప్లాంట్ లో వేకెన్సీస్ ఉన్నాయని అన్నారు. ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు స్కా నింగ్ మిషన్ తో పాటు రేడియాల జిస్ట్ తక్షణమే నియమించాలన్నారు. రోగులకు అవసరమైన బ్లడ్ ను స్టోరేజీ చేసే యూనిట్ అవసరమని అలాగే ల్యాబ్ సౌకర్యాలు సరిగా లేవన్నారు. గర్భిణీలు ఇతర ప్రాంతాల ఆసుపత్రు లకు మెరుగైన చికిత్సకు వారికి అంబు లెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు పరి ష్కరించకుంటే సంఘం ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇందిరాల త్రివేణి నర్సింగ్ లింగమ్మ, ఇందిరాల ఆదిలక్ష్మి ్మ, ఇందిరాల లక్ష్మి ్మ, బండి లక్ష్మి ్మ, ఎల్లంశెట్టి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు

# నీటి వాటపై అవగాహన లేని రేవంత్ హరీష్‌రావ్‌ను అడిగి తెలుసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

రాజాపేట, జూన్ 26 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటి వాటపై ప్రాజెక్టుల నిర్మాణం పట్ల అవగాహన లేకుండా వ్యవహరిస్తూ తెలంగాణ ప్రజలకు ప్రాంతానికి అన్యాయం చేస్తున్నాడని వెంటనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి హరీష్ రావుతో అవగాహన కల్పించుకోవాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హితవు పలికారు. గురువారం రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అన్ని రంగాల్లో తిరోగమనం లో ఉందన్నారు. కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లను దూషించడం తప్పుడు కేసులు బనాయించే కుట్రపూరిత ఆలోచనలతో రేవంత్ రెడ్డి కాలం గడుపుతున్నారని ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచించడం లేదన్నారు. ఆలోచన లేని వ్యాఖ్యలు చేస్తూ తెలంగాణకు ముఖ్యమంత్రి అన్యాయం చేస్తున్నాడన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి రావాలని రేవంత్ రెడ్డి కోరడం హాస్యాస్పదంగా ఉందని ఆయనకు సమాధానమిచ్చేందుకు హరీష్ రావు సరిపోతాడని గొంగిడి సునీత తెలిపారు.



సాగునీటిపై తెలంగాణకు న్యాయం జరిగేందుకు అఖిలపక్షంతో వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులు పూర్తి చేయలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవికి అనర్హుడని విమర్శించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతున్న అబద్ధాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంత పాడడం సబబు కాదని చంద్రబాబుకు ఊడిగం చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నాడన్నారు. అవసరమైతే నీటి వాటా కోసం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి ను పరామర్శించిన గొంగిడి : రాజపేట మండల కేంద్రంలో శస్త్ర చికిత్స చేయించుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు ఎడ్ల బాల లక్ష్మి ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్, పట్టణ అధ్యక్షులు బెడిదే వీరేశం, మదర్ డైరీ మాజీ డైరెక్టర్చింతల పూరి వెంకట్ రామ్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ పల్లె సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, మాజీ సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, రామిండ్ల నరేందర్, కర్ల కర్నకర్ రెడ్డి, కనకయ్య, కటకం స్వామి, బూరుగు సతీశ్ రెడ్డి, నర్సింగ రావు, గంధమల్ల సురేష్, పిట్టల వెంకటేష్, మోత్కుపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.. బసంతపురం గ్రామానికి చెందిన గుండ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తండ్రి ఇటీవల మరణించగా నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. వెంట మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్, యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కట్కూరి రమేష్, మహిళ అధ్యక్షురాలు గుండ్లపల్లి భవాని, ఉపసర్పంచ్ కట్కూరి శ్రీనివాస్, మెండు మహేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కట్కూరి మల్లేష్, నన్నబోలు రవీందర్ రెడ్డి, బుధయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజు శిక్షణలో పూర్తి చేసుకున్న కాంగ్రెస్ నాయకులు

రాజాపేట, జూన్ 26 ప్రభాతవార్త

స్వూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజా బహుదూర్ వెంకట రామిరెడ్డి హాస్టల్ మూడురోజుల పాటు శిక్షణ లో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆదివాసి గిరిజనుల నాయకులకు ఆదివాసుల హక్కులు రాజ్యాంగం పట్ల అవగాహన కను మరుగైపోయిన గిరిజన సంస్కృతి సాంప్రదాయం తోపాటు



సేవలాల్ మహారాజ్. బ్రిస్సా ముండా రాంజీ గోండు కొమరం భీం జయపాల్ సింగ్ ముండా ల చరిత్ర లను శిక్షణ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ రాంజీ నాయక్ చౌహాన్ ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మలోత్ విఠల్ నాయక్, బీబీనగర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజేందర్ నాయక్, ఆలేరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు క్రాంతి నాయక్, భువనగిరి మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, రుస్తాపూర్ మాజీ ఎంపిటిసి మోహన్ బాబు నాయక్, ఆలేరు ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

మోటకొండూర్ జూన్ 26 ప్రభాత వార్త

రైతులకు రైతు భరోసా పూర్తిస్థాయిలో అందించాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదయ్య అన్నారు ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణా లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తోక్కి సరియైన రీతిలో రైతు బరోస డబ్బులు వేయకుండా మోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా వేశామని రైతులను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేస్తున్నాయి కానీ ఏ ఒక్క రైతుకు కూడా రైతు భరోసా పూర్తిస్థాయిలో అందలేదని నాలుగు ఎకరాలు ఉంటే రెండు ఎకరాలకె పడ్డాయని, రైతులను మోసం చేస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చోరవ చూపి రైతులకు తక్షణమే పూర్తిస్థాయిలో రైతు భరోసా వేయించాలని, లేదంటే రైతులతో ధర్నా నిర్వహిస్తామని తెలపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల రవీందర్ రెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాయిని రామచంద్రా రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిలు ఎగిడి కృష్ణ, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఖురాన్, బిఆర్ఎస్ మండల యువజన విభాగ అధ్యక్షులు బీస కృష్ణంరాజు, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగ నాయకులు జీవిలికపల్లి వెంకటేష్, బోట్ల శ్రీనివాస్, బొట్లపాండు, మాజీ



మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు భూమండ్ల సుధీర్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య, టౌన్ యూత్ అధ్యక్షులు బోట్ల మహేష్, బిఆర్ఎస్ మండల నాయకులు బాల్ద లింగం, భూమండ్ల బీరయ్య, పన్నాల నవీన్ రెడ్డి, నాకిర్త ఉప్పలయ్య, రేగు నాగులు, కొల్లూరి మైసయ్య, బాల్ధ ఐలయ్య, గంధమల మధు, బోట్ల ప్రశాంత్ , వంగపల్లి సురేష్, గాజుల దామోదర్, గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

తుర్కపల్లి ,జూన్ 26 ప్రభాత వార్త

ఔవిద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కాకూడదని, యువత వీటికి దూరంగా ఉండాలని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ఆవరణలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల అలవాటు వల్ల



ఏర్పడే దుష్పరిణామాలను ప్రతిబింబించే పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం విద్యార్థులచే మాదకద్రవ్యాల నిరోధకంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయులు మహేష్, సతీష్, రోజా రమణి, సునీత, నవీన్, చంద్ర రెడ్డి, మధు, రమేష్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తాం



తుర్కపల్లి, జూన్ 26 ప్రభాతవార్త

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తాసిల్దార్ దేశ నాయక్ అన్నారు . తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో 22 ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేసినట్లు, గురువారం 123 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మరో విడతలో 82 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. వాసాలమర్రి గ్రామం లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని, రానివారు అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రఘు రామారావు, పంచాయతీ కార్యదర్శులు బైండ్ల మధు, శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు, కారోబర్ పలుగుల ప్రశాంతి, లబ్ధిదారులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి బిజెపి సాయం

రాజాపేట, జూన్ 26 ప్రభాతవార్త

రాజపేట మండలం బొందుగుల గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో బోదాస్‌మల్లయ్య చనిపోగా పెద్దకర్మ సంతాప కార్యక్రమం సందర్భంగాభార్య వెంకటమ్మ, కుటుంబానికి ప్రగాట సానుభూతి తెలుపుతూ భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ముత్యం రాజు ఆధ్వర్యంలో గురువారం 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేష్ ,జిల్లా కౌన్సిలర్ మెంబర్ పుట్ట వీరయ్య మండల ఉపాధ్యక్షులు చాపురం శ్రీశైలం , అమ్మరాజు శ్రీనివాస్, రాజ్యం కుమార్, కోనేటి శ్రీరామ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాల సంఘం చైర్మన్ గా గుడిపాటి



తుర్కపల్లి ,జూన్ 26 ప్రభాత వార్త

త్తుర్కపల్లి మండలం వేల్పు పల్లి గ్రామ పాల సంఘం చైర్మన్ గా మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. డైరెక్టర్లుగా ఎన్నబోయిన బిక్షపతి, మురుగు నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుడిపాటి హమారసింహారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, జూన్ 26 ప్రభాత వార్త

త్తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బోయిని సుజాత ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుల కనుకరాజు, బోయిని క్రాంతి, రామ్ రెడ్డి, బోయిని కైలాసం పాల్గొన్నారు

# డ్రగ్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలి

*సూర్యాపేట జూన్ 26 /*

మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని మెడికల్ కాలేజీ నుండి నిర్వహించిన ర్యాలీని ఎస్పీ నర్సింహ, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మెడికల్ కాలేజ్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా సద్దల చెరువు వద్దకు డ్రగ్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ సాగింది. అసదుల చెరువు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా విద్యార్థులతో మాదకద్రవ్యాల జోలికి వెళ్ళమని ప్రతిజ్ఞ చేయించారు అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ సమాజంపై మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిమానాలపై ప్రజలు అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని దీనివల్ల తల్లిదండ్రులు కుటుంబాలు బాధపడుతున్నారని, విద్యార్థులు మంచి స్నేహితులతో, క్రమశిక్షణతో, ఆరోగ్యవంతంగా ఉండాలని, మనకు తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని వాటి వలన దుష్ప్రభావాలకు లోను అవుతామని, తప్పుదారిలో పడకుండా మనమందరం ఆరోగ్యంగా ఉంటూ ఆటపాటలతో ఆనందంగా ఉండాలని కలెక్టర్ యువతకు సూచించారు మీకు అనుమానం వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1908కి చెప్పాలని అందరం డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపారని కఠినమైన చట్టాలను పెట్టారని



టూరిజం చైర్మన్ తెలిపారు మన సూర్యాపేట జిల్లాను డ్రగ్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని దీని కొరకు అందరం కలిసి ఉద్యమించాలని తెలిపారు డ్రెగ్ కు వ్యతిరేకంగా, డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు గోడపత్రికలను ఆవిష్కరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిడబ్ల్యుఓ రూప , ఆర్డీవో వేణుమాధవ్, తాసిల్దార్ కృష్ణయ్య, డీటీడీవో శంకర్ ,డివైఎస్ఓ రామచంద్రరావు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్న కుమార్, నరసింహ చారి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు మెడికల్ కాలేజ్ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ

*సూర్యాపేట టౌన్, జూన్ 26, ప్రభాతవార్త*

:మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని వచ్చేనెల జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని వాడ వాడలా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు 31 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా నియోజకవర్గం ,మండల కేంద్రం,గ్రామ గ్రామాన జెండా పండుగగా నిర్వహించాలని కోరారు. 30 ఏళ్ల గా మాదిగలు ఏ బి సి డి ల వర్గీకరణకు సుదీర్ఘ పోరాటం చేశారని సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దక్షి ణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింత బాబు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర



కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జీ చింత సైదులు మాదిగ, పడిదల ఈదయ్య మాదిగ, మొండి కత్తి లింగయ్య మాదిగ, ముక్కంటి మాదిగ, సైదులు మాదిగ, పెదపంగు కాటమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

*. జూన్ 26 ప్రభాతవార్త.*

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, ఎర్ర పహాడ్ గ్రామంలో 12 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి కేంద్రం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో సునీత, ఎమ్మార్వో శ్రీనివాసరావు తుంగతుర్తి నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, గుగులోత్ కృష్ణా నాయక్ వల్లమల్ల జయకర్ కట్ల మల్లారెడ్డి చంద్రారెడ్డి బంటు బద్రి అంబేద్కర్ తండు శీను తాడూరి లింగయ్య సత్యనారాయణ నారాయణ గణేష్ రాజలింగం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 26, ప్రభాతవార్త*

:క్రైస్తవులంతా ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకుందామని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రేస్ టెంపుల్ లో ఏర్పాటు చేసిన జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రైస్తవ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వాలు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాజానికి ఎంతగానో సేవలందించిన దళిత సంఘ జాతీయ నాయకులు గుద్దేటి ఎల్లయ్య మాదిగ ను సన్మానించారు అనంతరం ఆయన వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కాసర్ల శ్రవణ్ కుమార్, చీఫ్ అడ్వైజర్ కొత్తపల్లి సిల్వి ,కమిటీ వైస్ ప్రెసిడెంట్ రేమిడాల ప్రకాష్, ప్రధాన కార్యదర్శి కాపర్తి సైమన్, కోశాధికారి పూజర్ల శామ్యూల్, కిరణ్, చీఫ్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ,సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షుడు జలగం డేవిడ్ రాజ్ ,సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కే కరుణాకర్, కోదాడ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బ్రదర్ రామారావు ,తుంగతుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జాషువా తో పాటు 23 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పాస్టర్లు పాల్గొన్నారు






# విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

తుంగతుర్తి . జూన్ 26.ప్రభాతవార్త: విద్యార్థులకు పౌష్టికారమైన ఆహారాన్ని అందించాలని తహసిల్దార్ దయా నందు అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను చూసి మండలంలో అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాల ఇదేనా అని అన్నారు. పాఠశాలలో 288 మంది విద్యార్థులు ఉండటం ఆనందదాయకం అన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేశారు. అలాగే పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోద్దు

*నాగారం జూన్ 26 ప్రభాతవార్త*



యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అని నాగారం సర్కిల్ సీఐ రఘువీర్ రెడ్డి అని అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండల పరిధిలో అన్ని గ్రామాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్ధని సూచించారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరి కిషోర్ ఎంపీడీవో మారయ్య డాక్టర్ నాగరాజు ఎస్సై ఐలయ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రబాబు పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాల బారిన పడొద్దు

*తుంగతుర్తి . జూన్ 26. ప్రభాతవార్త.*




_యువత మాదకద్రవ్యాల బారిన పడవద్దని డాక్టర్ లింగమూర్తి అన్నారు గురువారం మండల పరిధిలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడుతూ యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై కట్టడి చేయాలని ,పాఠశాల,కళాశాల లో ఉన్న విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడాలని అన్నారు. "ఒక అవగాహన ఉన్న కుటుంబం ...ఒక సురక్షి తమైన సమాజం"అనే నినాదంతో ఈ ఇంటి నుండి అవగాహన ప్రారంభమై సమాజం మొత్తాన్ని మాదకద్రవ్య ముప్పు నుంచి కాపాడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ లు రవికుమార్ ,తాడూరి వెంకన్న ,హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న ,ఫార్మసిస్ట్ శోభారాణి ,యాదయ్య, ఆశా కార్యకర్తలు వెంకటలక్ష్మి శ్రీ, యాకలక్ష్మి శ్రీ ,పద్మ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శేరిగూడెంలో దత్త విద్యార్థి భరత్‌చంద్రాచారికి నిత్యవసరాలను అందించిన జిల్లా కలెక్టర్

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 26 (ప్రభాతవార్త)

సంస్థాన్‌నారాయణపురం మండలం శేరిగూడెం గ్రామంలోని జిల్లా కలెక్టర్ దత్తత తీసుకున్న భరత్‌చంద్రాచారికి గురువారం జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతారావు ఇచ్చిన మాట ప్రకారం రూ.5 వేల నిత్యవసర సరుకులను అందించి ఆ కుటుంబానికి అండగా నిల్చారు. ఈ సందర్భంగా భరత్‌కు మరోధైర్యంను కల్పించి ఉన్నత విద్యను అభ్యసించాలని, అందుకు తనవంతు సహాయం అందిస్తానన్నారు. ఎలాంటి అవసరం, ఆపద వచ్చినా తనకు చెప్పాలని, చదువు విషయంలో ఎలాంటి సహాయం కావాలన్న నేను



చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ ఆ విద్యార్థికి బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ. శేఖర్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ జయశ్రీ, తహాశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ జగన్ తదితరులున్నారు.

## వాణిజ్య పంటగా ఆయిల్ ఫామ్ సాగు

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 26 (ప్రభాతవార్త)

ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానశాఖ అధికారి కె.కవిత, మండల వ్యవసాయ శాఖ అధికారిని వర్షితలు అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో బద్దం మహేందర్‌రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్‌ను వారు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్కలు నేడు వాణిజ్య పంటలుగా సాగు చేయడం జరుగుతుందని, నాలుగేళ్ల తర్వాత పంట చేతికి అంది వస్తుందన్నారు. పంటలు చేతికి వచ్చేంత వరకు మొక్కడ మధ్య అంతర్ పంటలుగా పెసర,




మిర్చి, బొప్పాయి, వేరుశనగ వంటి పంటలను సాగు చేస్తూ అధిక లాభాలను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ జిల్లా అధికారి ఖాతఃజామోయినోద్దిన్, ఎఈఓ సైదులు, శవకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కె.హరీష్ తదితరులున్నారు.

## ప్రతిభావంతులకు విద్యా, వికాస పురస్కారాల అందజేత

చౌటుప్పల్, జూన్ 26 (ప్రభాతవార్త)



చౌటుప్పల్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1978-79 పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 202425 సం.రంలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన బొమ్మగోని రామ్‌చరణ్‌కు సిద్దార్థి పరస్కారంతో పాటు నగదు పారితోషికం, బాలికల విభాగంలో అగ్రంలో అత్యద్భుత ప్రతిభ కనపర్చిన చేకూరి ఐశ్వర్యకు శ్రీ విద్యా పురస్కారంలు, 9వ తరగతిలో ప్రతిభ కనపర్చిన షేక్ ఆఫ్రీన్‌కు నగదు పారితోషికాలను గురువారం విద్యా, వికాస పురస్కారాలతో పాటు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఎంఈఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు వినయ, వివేక, వికాసంతో విద్యను అభ్యసించాలని, సౌశీల్యమును పెంపొంది ంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కర్నె శివకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ చైర్మన్, పూర్వ విద్యార్థి బడుగు శ్రీరాములు మాట్లాడుతూ విశ్లేషణాత్మక నైపుణ్యాలు, నిర్మాణాత్మక ఆలోచనలు, నవ కల్పనలు రూపు దిద్దుకోవడానికి కృత్రిమ మేధస్సు కన్నా మానవ మేధస్సు ను విద్యార్థులు పెంపొందించుకోవాలని, గురువుల ఎడల పూజ్య భావమును కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం అంజిరెడ్డి, కర్నాటి సత్యనారాయణ, చింతల కరుణాకర్‌రెడ్డి, బొబ్బిళ్ల వెంకటేశ్వరకుమార్, అంబటి ప్రమీల, లలిత, దొమ్మాటటి యాదిరెడ్డి, బడుగు ప్రకాష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్, జూన్ 26 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం మోడల్ స్కూల్‌ను గురువారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, మధ్యాహ్న భోజనం, తరగతి గదులను ఆయన సందర్శించారు. విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనాన్ని ఆయన పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ గురువారావు, ప్రిన్సిపల్ అజరయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కానుగుల వెంకటయ్య తదితరులున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి ఎసిపి మధుసూదన్‌రెడ్డి

చౌటుప్పల్, జూన్ 26 (ప్రభాతవార్త)

విద్యార్థి దశ నుంచే సత్ప్రవర్తనతో ఉన్నత విద్యను అభ్యసించాలని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆంగీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం చెడిపోతుందన్నారు. డ్రగ్స్, గంజా రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను విద్యార్థులకు వివరించి వారిలో విద్య పట్ల మరింత ఆకస్తి పెంచేలా చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ మన్మధకుమార్, ఎస్ఐలు, తదితరులున్నారు.



## జనగాం పాల సంఘం చైర్మన్‌గా మంచాల జంగయ్య

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 26 (ప్రభాతవార్త)



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామ నార్మూల్ మదర్ డెయిరీ పాల సంఘం చైర్మన్‌గా మంచాల జంగయ్య నాలుగో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురు వారం ఎన్నికల అధికారి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నూతన ఎన్నికల సమావేశంలో జంగయ్య చైర్మన్‌గా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా కొండూరు స్వామి, కొండూరు ముత్యాలు, చంద్రమ్మ, అయిలయ్య, రాంరెడ్డి, బెల్లంకొండ నర్సింహ్, ఎం.నర్సింహ్, కె.యాదగిరి తదితరులు ఎన్నికయ్యారు.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న లారీ పట్టివేత

చౌటుప్పల్, జూన్ 26 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామ శివారులో ఆంధ్రా నుంచి హైద్రాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న పశువుల లారీని భజరంగ్‌దల్ కార్యకర్తలు గురువారం అడ్డుకుని పట్టుకున్నారు. ఈ సందర్భంగా లారీలో అక్రమంగా తరలిస్తున్న 2 ఆవులు, 43 ఎద్దులు మొత్తం 45 గోవులను పట్టుకుని పోలీసులకు అప్పగించగా లారీ డ్రైవర్ సమంగి కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.






## ఎమర్జెన్సీలో ప్రజలు స్వేచ్ఛ,మానవ హక్కులు కోల్పోయారు.

(సూర్యాపేట టౌన్, జూన్ 26, (ప్రభాతవార్త):



1975 జూన్ 25 న అర్ధ రాత్రి ప్రధాన మంత్రి ఇందిరమ్మ నాడు ఏకీకృత నియంతృత్వ ఆధిపత్య రాజ్యాధికార స్థిరీకరణ కోసం ఎమర్జెన్సీ ను ప్రకటించి దేశంలో 24 నెలలు ప్రజల స్వేచ్ఛ,మానవ హక్కుల ను హరించి ,అనేక మంది ప్రతిపక్ష నాయకులను జైళ్లలో నిర్బంధించి ,ఊచకోత కోశారని ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వరరావు అన్నారు ఇందిరమ్మ ఎమర్జెన్సీ కి 50 ఏళ్ళు నిండిన సందర్భంగా సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద నల్ల క్లాత్ లను ప్రదర్శిస్తూ నిరసన ను సిపిఐ(ఎమ్.ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించారుఈ సందర్భంగా వి.కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై,ప్రజాస్వామ్యం పై ఇందిరమ్మ ఎమర్జెన్సీ పేరుతో మొట్ట మొదటి దాడి కొనసాగించి ప్రపంచ ప్రజల ముందు కాంగ్రెస్ నరహంతక పరిపాలన బహిర్గతం అయిందని అన్నారురాజ్యాంగ బద్ధ హక్కులను,చట్టాలను అమలు చేయకుండా ఫాసిస్టు పరిపాలనను కొనసాగిస్తున్నారని అన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం. ఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు,పార్టీ అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిల్ల ఉదయగిరి, కంచనపల్లి సైదులు, పోలేబోయిన కిరణ్,పెద్దింటి రంగారెడ్డి,కాకి మోహన్ రెడ్డి,అలుగుబెల్లి వెంకటరెడ్డి,వి. నరసింహారావు, పిడి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పివైఎల్ నాయకులు బండి రవి, ప్రజా సంఘాల నాయకులు దాసరి శ్రీను, జిలేరు, మైబెల్లి, శీను, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ రాపర్తి చిన్న మల్సూర్ గౌడ్ కు నివాళులర్పించిన జర్నలిస్టులు

సూర్యాపేట టౌన్, జూన్ 26, (ప్రభాతవార్త):

జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ కు చెందిన ప్రముఖులు రాపర్తి చిన్న మల్సూర్ గౌడ్ జూన్ 15వ తేదీన మరణించారు. జూన్ 26 గురువారం దశదినకర్మ, ఇష్టబంతి పిల్లలమర్రి రోడ్డు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సందర్భంగా స్వర్గీయ రాపర్తి చిన్న మల్సూర్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించి చిన్న మల్సూర్ గౌడ్ కుమారులు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, రాపర్తి రమేష్ గౌడ్, రాపర్తి మహేష్ గౌడ్ లతోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జర్నలిస్టులు డాక్టర్ కృష్ణ బంటు, ఉయ్యాల నరసయ్య, తండు వెంకన్న, దుర్గం బాలు తదితరులు.



## డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

తుంగతుర్తి, జూన్ 26, ప్రభాత



వాడ్రగ్స్ రహిత సమాజాన్ని సమాజంలోని అన్ని వర్గాల వారు సమష్టిగా కృషి చేయాలని తహసిల్దార్ దయానంద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగంఅక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీలో పోలీసు, ఎక్సైజ్ శాఖ, అధికారులు వివిధ పాఠశాలల విద్యార్థులతో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ దయానంద్, సీఐ నరసింహారావు, ఎక్సైజ్ సీఐ రజిత, సిడిపిఓ శ్రీజ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు ఈ ర్యాలీలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించి నా అనంతరం వారు మాట్లాడుతూ సమాజానికి పట్టిన చీడపురుగు లాంటి డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతో ఉన్నదన్నారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలల్లో పోలీస్ శాఖ ద్వారా ప్రభుత్వం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నారు.సాధారణ ప్రజలు, విద్యార్థులంతా డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలన్నారు. మత్తు పదార్థాల బారిన పడడంతో యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందనీ, యువతీ యువకులు వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మద్దిరాల, నూతనకల్ ఎస్సైలు క్రాంతి కుమార్, వీరన్న, ప్రవీణ్ కుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చేత ర్యాలీ

తిరుమలగిరి జూన్ 26 ప్రభాతవార్త:




తిరుమలగిరి మండల కేంద్రంలోని ఫాతిమా స్కూల్ మరియు కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు చేత పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు మాటాడుతూ తిరుమలగిరి మండలాన్ని డ్రగ్ గంజాయి రహిత మండలం గా చేయాలని ఆయన అన్నారు మండలంలో యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని ఆయన సూచించారు మాదకద్రవ్యాల నిర్మాణంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమైందని విద్యార్థి దశ నుండే మంచి లక్షణాలతో అవలంబించుకోవాలని ఆయన సూచించారు చెడు మార్గాలకు బానిస కాకుండా ఉండాలని డ్రగ్ బానిస అయిన వారి జీవితాలు నాశనం అవుతున్నాయని భవిష్యత్తును కూలిపోతున్నారని ఆయన చెప్పారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్షణాలు అధిరోహించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హిందుత్వం ముసుగులో ఏకత్వంలో బిన్నత్వం సృష్టిస్తున్న బిజెపి

సూర్యాపేట జూన్ 26 ప్రభాతవార్త:

బిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారత దేశంలో బిజెపి పార్టీ హిందుత్వం ముసుగులో ఏకత్వంలో బిన్నత్వాన్ని సృష్టిస్తుందని శాసనసభ డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రు నాయక్ అన్నారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సహకారంతో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన జరిగిన ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం ముగింపు సభలో ఆయన కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఆదివాసి, గిరిజనులకు ఏదైన లబ్దిచేకూరిందంటే అది కాంగ్రెస్ పార్టీతోనే అని చెప్పారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ అందరి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమాల్లో గిరిజనుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఎక్కడ అయితే గిరిజనులు గౌరవించబడుతారో అక్కడ రాజ్యం, నాయకులు సంతోషం ఉంటారన్నారు. గిరిజనులను విస్మరించిన కేసీఆర్




నేడు అధికారం కోల్పోయి ఫాంహౌజ్ లో కూర్చున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ బునియాది శిక్షణ శిబిరం జాతీయ కోఆర్డీనేటర్ రాహుల్ బాల్, కాంగ్రెస్ ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డీనేటర్ కొట్య నాయక్ భూక్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, శిక్షణ శిబిరం ఇన్చార్జీ లింగం, రాజా ప్రతాప్, కృష్ణ, శ్రీను, మల్లికార్జున్, మోహన్, గుగులోతు నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కార్యదర్శి సన్మానించిన చైర్మన్ వేణారెడ్డి

సూర్యాపేట జూన్ 26 ప్రభాతవార్త:



భవిష్యత్తులో డి.శ్రీనివాసరావు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆకాంక్షి ంచారు. గురువారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్లో గ్రేడ్ 2 కార్యదర్శిగా పనిచేస్తూ గ్రేడ్ 1 కార్యదర్శిగా జగిత్యాలకు వెళ్తున్న సందర్భంగా వారిని సన్మానించి మాట్లాడారు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో 2023 నుండి 2025 వరకు సెక్రటరీగా మీరు చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని అన్నారు. ఉన్నత పదవుల వల్ల కొత్త అనుభవాలు, నైపుణ్యాలను నేర్చుకుని ఇతర సంస్థల పనితీరు విధానాలను తెలుసుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు వచ్చిన నా వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం మార్కెట్ కమిటీ సిబ్బంది బొకే ఇచ్చి పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ అధికారి కే ఎన్ శర్మ, ఉన్నత శ్రేణి కార్యదర్శి సంతోష్ కుమార్,పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, చింతమల్ల రమేష్,పందిరి మల్లేష్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,సాయి నేత,కోల నాగరాజు,యాడిని కాశీం,వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది,కమిషన్ దారులు, దడువాయిలు తదితరులు

## అవినీతి కార్యదర్శి చేప ని4 పట్టుకున్న ఏసీబీ అధికారులు

సూర్యాపేట జూన్ 26 ప్రభాతవార్త :



మరో అవినీతిఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఘట జిల్లాలో గురువారం చోటుచేసుకుంది.వి వరాల్లోకి వెళితే.. బొగ్గు ఉత్పత్తి కోసం యన్ ఓ సి జారీచేయడానికి పెన్ పహాడ్ మండలం అన్నారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ రూ.8 వేలు లంచం డిమాండ్ చేశారు.లంచం ఇవ్వడానికి తాము సిద్దమని చెప్పిన బాధితులు..ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. గురువారం ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చి పంచాయతీ ఆఫీసు కు వచ్చాడు. సరిగ్గా లంచం ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు ఎంట్రీ ఇచ్చి.. రెడ్ హ్యాండెడ్గాపట్టుకున్నారు. కేసు నమోదు చేసి. అదుపులోకి తీసుకున్నారు. సతీష్ కుమార్ నాంపల్లి కోర్టులో ప్రవేపెట్టనున్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మోతె జూన్ 26 ప్రభాత వార్త..




యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూర్యాపేట సిడిపిఓ శ్రీవాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని నామవరం గ్రామంలో నషా ముక్త్ భారత్ అవగాహన సదస్సులో భాగంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వివిధ రకాలైన మత్తు పదార్థాలకు బానిస కాకూడదని,విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ సాయి గీత, ఎంపీడీవో ఆంజనేయులు, వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ,ఎంఈఓ గోపాలరావు ,సూపర్వైజర్ జ్యోతి ప్రధానోపాధ్యాయులు బి ఎల్ ఎన్ చారి ఉపాధ్యాయులు లక్ష్మి ,నరసింహ, జనార్ధన్ పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఏ స్ ఐ లకు యస్ఐ లుగా ఉద్యోగోన్నతి ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి

సూర్యాపేట జూన్ 26 ప్రభాతవార్త:



జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లను పనిచేస్తున్న ఆరుగురు ఏఎస్ఐ లకు ఎస్సైలుగా గా ప్రమోషన్ లభించినది.ప్రమోషన్ పొందిన సిబ్బంది.1. తీ.రామచందర్.2. తీ.హనుమాన్.3. జు. వెంకన్న 4. బి. చిన్న మల్సూర్.5. శి.ముత్తయ్య.6. శ్రీ .రహిముద్దీన్ 7. ప్రమోషన్ పొందిన సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ గారు కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## డ్రగ్స్ పై యువత కు అవగాహన

వేములపల్లి, జూన్ 26ప్రభాత వార్త

జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని, ఎస్ ఐ ఆధ్వర్యంలో పోలీసులు,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించి,యువత, డ్రగ్స్ కు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మండలంలో ఎక్కడైనా మత్తు కు సంబందించిన గంజాయి, డ్రగ్స్ లాంటి హానికరం పదార్థదాలను వినియోగిస్తున్నట్లయితే,తమ దృష్టికి తీసుకురావాలని, మండల కేంద్రం లో ర్యాలీ అనంతరం మాట్లాడారు.డ్రగ్స్ రహిత జిల్లా లో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం,వైస్ ప్రిన్సిపల్ పి. ప్రసాద్ ,పి.అంజయ్య, సుంకరబ్రహ్మం,కిరణ్,జానకిరాములు, మల్లేశ, కమల్ హాసన్, అనీల్ మరియు పోలీస్ శాఖ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్ అంబటి ప్రభాకర్ రెడ్డి. బి.శిరీష ,శ్రీనివాస్, తస్లీమా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

మిర్యాలగూడ. జూన్ 26 ప్రభాతవార్త

ఆలగడప మూసి నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ని గురువారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు సీజ్ చేశారు. రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాలు ప్రకారం... పోలీస్ వాహన తనిఖీలు చేస్తుండగా గ్రామానికి చెందిన పట్టేటి పవన్ అనే వ్యక్తి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తూ పట్టుబడగా, అతనితో పాటు ట్రాక్టర్ యజమాని పాతకోటి వెంకన్నలపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# మహిళలు కోటేశ్వరులుగా మారాలి

## త్వరలో మహిళలకి పెట్రోల్ బంక్ లు

*సూర్యాపేట జూన్ 26 ప్రభాతవార్త:*

మహిళలు కోటేశ్వరులుగా మారాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాక్షి ంచారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో అలీప్ అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ ప్రైన్యూర్ ఆఫ్ ఇండియా, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మహిళలకి నిర్వహించిన శిక్షణ తరగతులులో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాంప్ రైసింగ్ అండ్ ఆక్సిలీరేటింగ్ ఎమ్ ఎస్ ఎమ్ ఈ పెర్ఫార్మన్స్ అనేది ప్రపంచ నిధులతో ఎమ్ ఎస్ ఎమ్ ఈ ను బలపేతం చేసే పథకం. ర్యాంప్ పథకంలో భాగంగా స్వయం సహాయక బృందాలును ఎమ్ ఎస్ ఎమ్ ఈ పరిధిలోకి తెచ్చి వారి అభ్యున్నతి సాధించాలనే సంకల్పం తో పని చేస్తుంది అని, దీనిలో భాగంగా మహిళలను వ్యాపారవేత్తలాగా మారెందుకు 15 రోజుల పరిశ్రమ నిర్వహణ, వ్యాపార ఉత్పత్తుల మార్కెటింగ్ మెలుకువలు, నైపుణ్యాభివృద్ధి కొరకూ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని శిక్షణ అనంతరం ఎస్ హెచ్ జి మహిళల కోసం సొంతంగా వ్యాపారం చేయుటకి అవసరమైన సహాయం చేస్తుందని తెలిపారు. మహిళలకి బ్యాంక్ లింకేజి ల ద్వారా జిల్లాలో 700 కోట్ల



రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగిందని దీని ద్వారా మహిళలు కిరణ్, ఫ్యాన్సీ, చీరల దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకి యూనిఫామ్ లు మహిళా సంఘాల ద్వారానే కుట్టించటం జరుగుతుందని, ప్రభుత్వం త్వరలోనే సోలార్ ప్లాంట్స్, గోదాం లు, పెట్రోల్ బంక్ లు మహిళలలచే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వేల కిలోమీటర్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే ప్రారంభం అవుతుంది అని అలాగే సమాలోచనలు ఉన్న మహిళలు అందరు కలిసి ప్రణాళిక బద్ధంగా వ్యాపారం చేసి మార్కెటింగ్ లో మెలుకువలు తెలుసుకొని ఆకర్షణియంగా ప్యాకింగ్ చేస్తూ మారుతున్న సమాజం కి అనుగుణంగా నైపుణ్యాన్ని నేర్చుకొన్ని డిమాండ్ ఉన్న వాటిలో వ్యాపారం చేసి ఉన్నత స్థాయి కి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అలీప్ సెక్రటరీ పద్మజ కృపాకర్, డి ఆర్ డి ఏ పిడి వివి అప్పారావు, ఏపిడి సురేష్, లక్షీ ్మనారాయణ, డి బి యమ్ లు, ఏ పి యమ్ లు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా ఉండండి

## ఆరోగ్యాలు కాపాడుకోండి

## మత్తు పదార్థాల నివారణకు సహకారం ఇవ్వాలి

### సిఐ జి.చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 ప్రభాతవార్త*

మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం ద్వారా విద్యార్థులు, యువకులు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలో విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్చంద సంస్థల ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు, ఇతర నాయకులతో కలిసి మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో డ్రగ్స్ వద్దు.. చదువు ముద్దు అంటూ డ్రగ్స్ వ్యతి రేక నినాదాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ నేడు దేశంలో విద్యార్థులు, యువత చెడు సావాసాలతో మాదక ద్రవ్యాలకు, గంజాయి వం టి ఇతర మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఆరోగ్యాలతోపాటు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ వల్ల శారీరక మానసిక సమస్య లతోపాటు ఆర్థికపరమైన ఇబ్బందులు,



తెలియని తప్పుకు శిక్షలకు బలికావలసి వస్తుందని అన్నారు. ఇటీవల హుజూర్‌నగర్‌లో 30 మంది యువకులను గంజాయి కేసుల్లో అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు మత్తుకు బానిసలుగా కాకుండా జాగ్రత్త పడాలని ఈ విషయం లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత ఎక్కువగా ఉందని తెలుపుతూ మత్తు పదార్థాల అమ్మకాలు, వినియోగం విషయంలో పోలీస్ వారికి సమాచా రం అందించాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, ఎంపిడివో లావణ్య, ఎంఈవో సైదానాయక్, సిడిపివో వెంకటలక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్, తాతరాజు శ్రీనివాస్, ఏఎస్ఐలు సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రోగులకు అందుబాటులో డాక్టర్లు సిబ్బంది ఉండాలి

*రామన్నపేట, జూన్ 26 ప్రభాతవాప్తలు*

సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చి రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు డాక్టర్లు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. గురువారం రామన్న పేట లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితులను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షుణంగా పరి శీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి, వైద్య సిబ్బంది ఎంత మంది ఉన్నారని, ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీసి అలసత్వం ప్రదర్శిస్తున్న ఐదుగురు డాక్టర్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధుల పట్ల నిరక్ష ్యంగా ఉంటే ఎందుకు సస్పెండ్ చేయ కూడదో తెలియజేయ వచ్చాని



న్నారు. విధులకు హాజరు కానీ డాక్టర్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదుగురు డాక్టర్ లు విధులకు హాజరు కాకపోవడం పట్ల డాక్టర్ ల పై ఆగ్రహం వ్యక్తం చేసి డాక్టర్స్ సమయ పాలన పాటించాలని సమయ పాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది సూపరిండెంట్ దగ్గర లీవ్ మంజూరీ కాకముందే ఎలా లీవ్ తీసుకుంటారని సూపరిండెంట్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు. అందరూ సిబ్బంది సెలవు పై వెళితే హాస్పిటల్ కి వచ్చే పేషెంట్లను ఎవరు పట్టించుకుంటారని ప్రశ్నించారు. సిబ్బంది లీవ్ లెటర్స్ ని పరిశీలించి అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్ని సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని, ఎంత మంది పేషంట్లు వస్తారని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు ప్రసవం కోసం వచ్చే వారితో ప్రేమగా మాట్లాడి వారిని డెలివరీ అయినా తర్వాత సురక్షతంగా ఇంటికి పంపాలని సూచించారు. వచ్చిన రోగులకు వెయిటింగ్ హాల్ లో వసతులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఓపి ని తనిఖీ చేసి రోజుకి ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అవుట్, ఇన్ పేషెంట్ల రిజిస్టర్ ను పరిశీలించి ఎమర్జెన్సీ వార్డ్ ని కలియ తిరిగారు. ఆసుపత్రి కి వచ్చిన వారిని పరీక్షల కోసం ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్పిటల్ డైట్ చాట్ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కాంట్రాక్టర్ కు చెప్పారు. పనితీరు మారకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మందుల కొరత లేకుండా చూడాలని, మందుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అలవాటుగా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

*. సూర్యాపేట జూన్ 26 ప్రభాతవార్త:*



జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి తో కలిసి జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ పోలీసు అధికారి పటిష్టంగా పని చేయాలని సూచించారు. సమీక్ష లో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదుల పై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడి షిటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షి ంచారు. ప్రతి గ్రామంలో స్థానిక పోలీసు అధికారుల ఫోన్ నంబర్ అందుబాటులో ఉంచాలి అని ఆదేశించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలి అన్నారు. కేసులు పెండింగ్ లేకుండా దర్యాప్తు చేయాలి, వేగంగా పోలీసు సేవలు అందించాలి, ప్రజలకు అందుబాటులో ఉండాలి అన్నారు. పాత నెరస్తులపై నిఘా ఉంచాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, అక్రమ రవాణా నివారణకు నిత్యం తనిఖీలు చేయాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇన్స్పెక్టర్ హరిబాబు, సిఐ లు చరమంద రాజు, రజిత, శివ శంకర్, రాజశేఖర్, రామకృష్ణా రెడ్డి,, నరసింహారావు, రఘువీర్ రెడ్డి, యస్ ఐ లు, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం




*మేళ్లచెరువు జూన్ 26 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, పంచామృత అభిషేకములు, హారతులు, శ్రీదత్తాత్రేయస్వామి వారికి సహస్రనామ అర్చనలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, ధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

*ఆత్మకూరు(ఎం) జూన్ 26 ప్రభాతవార్త:*



ప్రజలకు అత్యవసరమైన విద్య, వైద్య సేవలో రాజకీయాలు చేయమని అర్హులైన నిరుపేదల అందరికీ ప్రభుత్వం అందించే పథకాలు తప్పనిసరిగా అందజేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన నల్లబాల నరసింహారెడ్డికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి నరేంద్ర గుప్తా, మాజీ ఎంపీపీ తన మంగమ్మ శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొంతర పోయిన నవ్య భాస్కర్, లింగాలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ గీత విట్టల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బుడిగి నరసింహ, మేకల మహేష్ రెడ్డి, నల్ల నరేష్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త

జూలై 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి కోరారు, ఆయన గురువారం నేరేడుచర్ల లోని రైస్ మిల్లుల యజమానులకు డ్రైవర్స్ యూనియన్ తరపున సమ్మె నోటీసు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు హెల్త్ కార్డు ప్రమాద బీమా ఏర్పాటు చేయాలని కార్మికుల పిల్లలకు యాజమాన్యం ఉచిత విద్యను అందించాలని కార్మికులకు ఉరితాడు లాంటి చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ అధ్యక్షుడు ఆకుల అంజి మడకశివ సైదులు రమేష్ ముత్తిలింగం శ్రీను మహేష్ శ్రీరాములు భిక్షం గోపి తదితరులు పాల్గొన్నారు

## షూ, టై, బెల్ట్ ఐడి కార్డులు అందజేత



నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త

పీఎం శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సోమవరం లో విద్యనభ్యసిస్తున్న 137 మంది విద్యార్థిని విద్యార్థు కు గురువారం మండల విద్యాధికారి పి.సత్యనారాయణ రెడ్డి షూ, టై ,బెల్ట్ ఐడి కార్డులు అందజేశారు, ఈసందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పీఎం శ్రీ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరై క్రమశిక్షణతో మెలగాలని, చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే లక్ష్మయ్య ,ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు నాగయ్య, జైహింద్ ,అంజయ్య ,అనుష ,ప్రదీప్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఓపెన్ టెన్త్ .ఇంటర్ కు అడ్మిషన్లు ప్రారంభం

నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త

వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 2025 2026 సంవత్సరానికిఅడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని ఆసక్తి,అవసరం వున్నవారు అడ్మిషన్లు పొందాలని నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్,సహాయ కో ఆర్డినేటర్లు బట్టుమధు, నాగండ్ల. నర్సింహారావులుగురువారం తెలిపారు.చదువు మధ్యలో మానివేసిన వారికి ఇది వరమని వెంటనే అడ్మిషన్లు తీసుకొని కోర్సులు పూర్తి చేసుకోవాలని సూచించారు.ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం చదివిన రికార్డు షీట్ లేక టి సి ,ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఫోటో సమర్పించాలని,ఇంటర్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి పాస్ మెమో టీసీ, కులదృవీకరణ పత్రం,ఆధార్ కార్డు,ఫోటో తో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఇంటర్ కోర్సు ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు వివరాలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సంప్రదించాలని కోరారు

## మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

చండూరు,26జూన్,ప్రభాతవార్త:

వాయు శబ్ధ కాలుష్యాలను నివారించే దిశగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ కమిటి సభ్యులు కోరారు.గురువారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోగల (లకినేని గూడెం) శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయప్రాంగణలో కమిటీ సభ్యులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని,సామాజిక బాధ్యతగా మొక్కలను నాటాలని, ఇందువల్ల పర్యావరణ పరిరక్షణతోపాటు మానవాళి మనుగడకు ఎంతో దోహాద పడుతుందన్నారు.పార్యావరణ పరిక్షణకోసం మొక్కలు నాటామన్నారు.ఈ కార్యక్రమంలో

## ఘనంగా అయ్యప్ప దేవాలయ వార్షికోత్సవం



గరిడేపల్లి, జూన్ 26, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో శ్రీ హరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం చతుర్దశ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచి దేవాలయంలో సుప్రభాత సేవ, మామిడి తోరణాలు, స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అర్చన, పుష్పాలంకరణ, ఆలయ కమిటీ అధ్యక్షులు ముత్తినేని సోమయ్య విజయ దంపతులచే పట్టు వస్త్రాల సమర్పణ, శ్రీ లక్ష్మీ ్మ గణపతి రుద్ర నవగ్రహ వాస్తు హోమములు, పూర్ణాహుతి, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం తో పాటు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఆలయ పూజారులు రాయప్రోలు భద్రయ్య శర్మ, శ్రీరామయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, పారిశ్రామిక వ్యాపారవేత్తలుగా ఎదగాలి





హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడి రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళ పారిశ్రామిక వ్యాపారవేత్తలుగా ఎదగాలని డిఆర్‌డిఏ పిడి అప్పారావు, అలీప్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ స్వరూపలు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని లక్ష్మినర్సింహ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన స్వయం సహాయక బృందాలు, యువ మహిళ చిరు వ్యాపారులకు ర్యాంప్ (రైజింగ్ అండ్ యాక్స లేటింగ్ ఎంఎస్ఎంఈ ఫర్‌ఫార్మెన్స్) డిఆర్‌డీఏ సెర్ప్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఔత్సాహి కమైన యువ మహిళలను వ్యాపార రంగంలో రాణించేలా ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ, మార్కెటింగ్ మెలకువలు నేర్పుతున్నట్లు తెలిపారు. చాలా మంది మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్నారని అలాంటి వారికి దీర్ఘకాలిక చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు కోసం అవసరమైన శిక్షణ అందించి రుణ సదుపాయం పొందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలీప్ సంస్థ కోఆర్డినేటర్స్ పద్మావతి,రాధతోపాటు ఏపిఎం శ్రీనివాస్,షర్మిల, సుజాత, గురుమూర్తి, జ్యోతిరాం, ఎల్లయ్య, చిన్న, కనకదుర్గ, 7 మండలాలకు చెందిన 210 మంది మహిళలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన యువత చేతిలోనే ఉంది



గరిడేపల్లి,జూన్ 26, ప్రభాతవార్త :

మాదక ద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యా ర్థుల చేతుల్లోనే ఉందని ఎస్ఐ చలికంటి నరేష్ పేర్కొన్నారు.బుధవారం గరిడే పల్లి మండలం కేంద్రంలోని కల్మల్ చెర్వు రోడ్డు లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావి తరాలకు మంచి భవిష్యత్ అందించాలన్నారు. ఒక మంచి ఉద్దేశ్యంతో మత్తు పదార్థాల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.విద్యార్థుల దృష్టి అంతా జీవిత లక్ష ్యంపై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి,డ్రగ్స్ ,ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు.గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడితే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడు చేస్తుందన్నారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ ఎంఈఓ భ త్రు నాయక్,డాక్టర్ నరేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి, ఏడబ్ల్యు టిఎస్,ఆశా కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉన్న మండలంగా ఉండాలి




మేళ్లచెరువు జూన్ 26 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. తదుపరి అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించిన మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన సభలో ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు వాడని మండలంగా మేళ్లచెరువు మండలం ఉండాలని మండల ప్రజలంతా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు.మాదక ద్రవ్యములు వాడటం వలన కలిగే అనర్థాల గురించి, అనారోగ్యాల గురించి వివరించారు. డ్రగ్స్‌ను నిర్మూలించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన ఆశయమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, కస్తూరిబా ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పలు శాఖల అధికారులు,సిబ్బంది,మాజీ ప్రజాప్రతినిదులు, గ్రామపెద్దలు, స్థానిక ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హుజూర్‌నగర్ రూరల్,జూన్ 26,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామ పంచాయతి కార్మికుల వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి, ఎంపీడీవో లావణ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీలం. శీను మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న కార్మికుల వేతనాలను విడుదల చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు



చేయడంతో పాటు పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . జులై 9న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఇంటి తిరపయ్య, షేక్ అస్సాన్ మియా, సురభి వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి ,మట్టయ్య వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను మోసం చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*రామన్నపేట, జూన్ 26 (ప్రభాతవార్త)*



రైతులతో పాటు అన్ని వర్గాలను మోసం చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా రేవంత్ రెడ్డి అని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు, గురువారం రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామ మహిళలతో ఆయన మాట్లాడారు, కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోయామని, తులం బంగారం ఊసే లేదని వారు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తితో తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ సర్కార్ రైతు సంబరాల పేరిట హడావుడి చేస్తోందని చిరుమర్తి ఫైర్ అయ్యారు, రైతుల్ని నిండా ముంచి నమ్మించి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాలా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు, రైతును రాజును చేయాలన్న ఉద్దేశ్యంతో పంటకు పెట్టుబడి సాయంగా కేసీఆర్ ప్రారంభించిన పథకం ద్వారా గత 9 ఏండ్లలో రైతు బంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడతల్లో సుమారు 75,000 కోట్లు జమ చేసాడని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి సారి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి 7500 కాకుండా 5000 ఇచ్చి, రెండో విడత పూర్తిగా ఎగ్గొట్టి, మూడో పంటకు 4 ఎకరాల పైన ఉన్న రైతులందరికీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా అంటూ ఆయన ఎద్దేవా చేశారు. సగం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా? అన్ని రకాల వడ్లకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకే అని మాటమార్చి బోనస్ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా అంటూ ఫైర్ అయ్యారు రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు నడ్డి విరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు, కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని రైతు భరోసా నిధులు వేసి సంబరాలు చేస్తున్నారన్న విషయం రైతులకు స్పష్టంగా అర్థం అయ్యే రైతు సంబరాల్లో రైతులెవ్వరు పాల్గొనటం లేదని స్పష్టం చేశారు. ఇది ఎన్నికల స్టంట్ గానే రైతులు చూస్తున్నారనీ, ఇప్పటికైనా సంబరాల పేరిట ఎన్నికల డ్రామాలు ఆపి రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలి



*చింతపల్లి, 26జూన్, (ప్రభాతవార్త):*

మండల కేంద్రంలో సాయిసన్నిధి ఆధ్వర్యంలో జూలై 2వ తేదీన నిర్వహించే పూరి జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలని సాయిసన్నిధి చైర్మన్ మంచికంటి ధనుంజయ కోరారు. గురువారం సాయిసన్నిధి ఆలయంలో రథయాత్రవాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను యువతకు తెలియజేసి వారిని భాగస్వాములను చేసేవిధంగా యాత్ర కొనసాగుతుందన్నారు. భజన కోలాట బృందాల సాంస్కృతిక ప్రదర్శనలు యాత్రముందు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 3గంటలనుండి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంనుండి సాయి సన్నిధి దేవాలయంవరకు ఈ యాత్ర కొనసాగుతుందని, అనంతరం అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. అన్ని దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొమిరిశెట్టి వెంకటయ్య, పూరె కృష్ణయ్య, చెనమోని రాములు, గోవింద్ యాదగిరి, బొల్లు ని సత్యనారాయణ, మన్మథచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆవిష్కరణల ప్రదర్శన



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 26*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు స్వయంకృషితో ఆవిష్కరించిన ఇంజనీరింగ్ పరిక రాలను నేడు కళాశాల ఆవరణలో ప్రదర్శించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ , రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి హాజరుకానున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్. సుధారాణి తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను గురువారం ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, డీన్ ఆచార్య రేఖ, డా॥జయంతి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆషాడం మొదటిరోజు భక్తుల దర్శనం



*భువనగిరి, జూన్ 26 ప్రభాతవార్త*

ఆషాడ మాసం మొదటిరోజు గురువారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారిని అధిక సంఖ్యలో భక్తజనులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తజన సందోహం నెలకొంది. ఆషాడ మాసంలో శ్రీ స్వామివారిని దర్శించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను అర్చక స్వాములు తెలిపారు., శ్రీ స్వామివారి అభిషేక దర్శనం, కళ్యాణోత్సవం, సత్యనారాయణ స్వామి వ్రత పూజలు, జోడు సేవలు, సువర్ణ పుష్పార్చన ఇతర మొక్కు పూజలను చెల్లించుకున్నారు. అమ్మవార్ల దర్శనం చేసుకున్న భక్తులకుఅర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వివిధ కైకర్యాల ద్వారా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంకు 35 లక్షల 62 వేల 729 రూపాయలు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## కొండమల్లేపల్లి నూతన సిఐగా నవీన్‌కుమార్

*కొండమల్లేపల్లి, 26జూన్, (ప్రభాతవార్త):*



కొండమల్లేపల్లి సిఐగా ఎ. నవీన్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నాంపల్లి సిఐగా పని చేశారు. మూడు నెలలక్రితం బదిలీపై ఐజి ఆఫీస్‌కు వెళ్లారు. అనంతరం అక్కడినుండి కొండమల్లేపల్లి సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన సిఐ నవీన్‌కుమార్‌ను స్థానిక ఎస్ఐ అజ్మీర రమేష్‌తోపాటు గుడిపల్లి, గుర్రంపోడ్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. సిఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, చట్టాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షలుపడేలా ముందుకు వెళతామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించబోమన్నారు. ప్రజలు మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని సూచించారు. ప్రజల స్వేచ్ఛకు హానికలిగించేవారిపై చర్యలు తీసుకుంటామని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడతామని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. డ్రగ్స్, గంజాయి, పేకాటలపై ఉక్కుపాదం మోపనున్నట్లు తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.

## అన్నదానంతో మానవతా సందేశం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 26*

ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ జన్మదిన వేడుకలు గురువారం నార్కట్పల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను హరికృష్ణ చేతుల మీదుగా కట్ చేయించి, పాల్గొన్న వారికి పంచిపెట్టారు. అనంతరం ఆసరా సంస్థ ఆధ్వర్యంలో మనం స్వచ్ఛంద సేవ సంస్థ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని హరికృష్ణ ప్రారంభించి, స్వయంగా వృద్ధులు, నిరుపేదలకు వడ్డించి సేవా మనోభావాన్ని చాటారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ పుట్టినరోజులు వ్యక్తిగతంగా జరుపుకోవడం కన్నా, అవసరంలో ఉన్నవారితో పంచుకోవడం నిజమైన ఆనందానికి దారి తీస్తుందన్నారు. నిస్సహాయులకు చేయూత అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. సేవే మానవతా మార్గమని నమ్ముతున్నానని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఆశిస్తున్నాను అని అన్నారు. హరికృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దైద నాగరాజు, ఆసరా సభ్యులు, హరీష్, ఉపేందర్, శివ సాయి, మనం సేవా సంస్థ ప్రతినిధులు, స్థానిక పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తల త్యాగాలను స్మరిస్తూ...

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 26*

జూన్ 25/1975 ఇదే రోజు తమ నిరంకుశ , అవినీతి పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంను అణచివేత చేతగాని ఇందిరా గాంధీ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ఎమర్జెన్సీ ని(అత్యవసర పరిస్థితి)దేశ ప్రజలపై విధించి , బిజెపి, సోషలిస్టు, ఆర్ఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్షల కొద్ది అరెస్టు చేసి జైళ్లను నింపిన పాపిష్టి రోజును స్మరిస్తూ ఆనాడు కార్యకర్తలు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వల్లాడు జిల్లా నర్సరావు పేటలో బిజెపి ఆధ్వర్యంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైళ్ల పాలైన కార్యకర్తలను సన్మానించి, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.



విచారించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు పొల్వాయి భాస్కర్‌రావును సన్మానించారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



*రాజాపేట, జూన్ 26 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల కళాశాలలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ విద్యార్థుల నిర్దేశించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. సైబర్ నేరాలు, చైన్ స్నాచింగ్ ఇతర అంశాలను వివరిస్తూ విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేశారు. ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది గురుకుల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వాలిబాల్ నెట్‌ల బహుకరణ

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 26*

స్వర్గీయ శాంతి రెడ్డి జ్ఞాపకార్థం శాంతి రెడ్డి ఫౌండేషన్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి మహాత్మా గాంధీ యూనివర్సిటీకి వాలీబాల్స్ అండ్ నెట్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల్ రవి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ హరీష్ కుమార్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ శంకర్, స్పోర్ట్స్ బోర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ మురళి, డాక్టర్ వై శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

